ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పశ్చిమ గోదావరి
జిల్లా వార్తలు
5
బుధవారం 25 సెప్టెంబరు 2024



భీమవరం ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 31.0 - కనిష్ఠం : 26.0
తణుకు : 31.0 - 26.0



తణుకులో జెండా ఊపి 2కే రన్ ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ నాగరాణి, ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ

## ఆరోగ్య సమాజాన్ని నిర్మిద్దాం

### జిల్లా కలెక్టర్ నాగరాణి పిలుపు.. తణుకులో 2 కే రన్

తణుకు/అత్తిలి, సెప్టెంబరు 24 : 'ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం. ఇందుకు పచ్చదనం, పరిశుభ్రత, దేహదారుఢ్యం ఎంతో దోహదపడతాయి' అని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. మంగళవారం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా 2 కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకూడదు. దీనికి కేటాయించిన ప్రదేశంలో వేయాలి. విద్యార్థి దశ నుంచి మంచి అలవాట్లు అలవర్చుకోవాలి' అని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ తణుకు పట్టణం పచ్చదనం, పరిశుభ్రతలో ఉత్తమంగా ఉండేదని, గత ప్రభుత్వ హయాంలో అది కొరవడిందన్నారు. చిట్టూరి ఇంద్రయ్య కాలేజి నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు వేలాది మంది విద్యార్థులు పచ్చదనం, పరిశుభ్రతపై ప్లకార్డులు ప్రదర్శిస్తూ రన్‌లో పాల్గొన్నారు. ఇన్‌చార్జి ఆర్డీవో బి. శివన్నారాయణరెడ్డి, మున్సిపల్ కమిషనర్ టి.రామ్‌కుమార్, తహశీల్దార్ డీవీఎస్ఎస్ అశోక వర్మ, ప్రగతి విద్యాసంస్థల డైరెక్టరు ప్రగతి రాజా, భాష్యం ప్రిన్సిపల్ శివన్నారాయణరెడ్డి, కలగర వెంకటకృష్ణ, డాక్టర్ దొమ్మేటి వెంకటసుధాకర్, బసవా రామకృష్ణ, వావిలాల సరళాదేవి తదితరులు పాల్గొన్నారు. అత్తిలి మండలం మంచిలిలో జరిగిన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ అభివృద్ధి అంటే సీఎం చంద్రబాబు గుర్తుకు వస్తారన్నారు. వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం అమలుచేసిన అభివృద్ధిని వివరించారు. అర్హులకు పెన్షన్లు ఇచ్చే విధంగా అక్టోబరు నుంచి కొత్త పింఛన్ నమోదు కార్యక్రమం ప్రారంభం అవుతుందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ చెప్పారు. దీపావళికి ఉచిత గ్యాస్ సిలెండర్లు అందిస్తామన్నారు.

## తీరంలో నేటి నుంచి వేట నిషేధం

### తాడేపల్లిగూడెంలో దంచికొట్టిన వాన



నరసాపురం/తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 24: వాయుగుండం కారణంగా నరసాపురం తీరంలో మూడు రోజుల పాటు సముద్ర వేటను నిషేధించినట్లు జిల్లా మత్స్య శాఖ జేడీ ఆర్వీ ప్రసాద్ చెప్పారు. బుధవారం నుంచి నిషేధాజ్ఞలు అమల్లోకి వస్తాయన్నారు. తుఫాన్ తీరం దాటే వరకు మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లొద్దని అన్నారు. వేటకు వెళ్లిన బోట్లను వెనక్కి రప్పిస్తున్నామన్నారు. వాయుగుండం కారణంగా మంగళవారం ఉదయం నుంచి వాతావరణం మేఘావృతమై చినుకులు పడ్డాయి. సముద్రంలో అలల ఉధృతి పెరిగింది. మత్స్యకారులు అప్రమత్తమై బోట్లు, వలలను ఒడ్డుకు చేర్చుకుంటున్నారు. తాడేపల్లిగూడెం పరిసర ప్రాంతాల్లో ఉదయం నుంచి ఎండ ప్రతాపం చూపగా మధ్యాహ్నం ఒక్కసారిగా ఆకాశం మేఘావృతం కావడంతో వర్షం మొదలైంది. రెండున్నర గంటలపాటు వర్షం ఆగకుండా కురవడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వ్యాపారాలు స్తంభించాయి. పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడ్డారు.

## పీహెచ్‌సీ వైద్యాధికారుల జీతభత్యాల్లో కోత లేదు

ఏలూరు అర్బన్, సెప్టెంబరు 24: పీజీ వైద్య విద్య ప్రవేశాల్లో 30 శాతం సీట్ల ఇన్‌సర్వీస్ కోటాపై గ్రామీణ ప్రాంత పీహెచ్‌సీల వైద్యాధికారుల సమ్మె కొనసాగుతోంది. గైర్హాజరు రోజులకు సెప్టెంబరు జీతభత్యాల్లో కోత విధించాలని ఇటీవల జారీ చేసిన ఉత్తర్వులను సవరించారు. ఈ మేరకు ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్ మంగళవారం సవరణ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 17 నుంచి సమ్మెలో పాల్గొంటున్న వైద్యాధికారుల్లో ఎవరికీ సెప్టెంబరు జీతభత్యాల్లో కోత విధించవద్దని, మినహాయింపుపై అక్టోబరులో నిర్ణయం తీసుకుంటామన్నారు. పీహెచ్‌సీల డీడీవోలు సెప్టెంబరు జీతభత్యాల బిల్లులను తయారుచేసి ఖజానాకు పంపాలని, వీటిని ఆమోదించాలని ఏపీ సీఎఫ్ఎంఎస్ ముఖ్య కార్యనిర్వహణాధికారికి డైరెక్టర్ పంపిన లేఖ నకళ్లను వైద్యాధికారుల సంఘం ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పూర్ణచంద్రకుమార్ పత్రికలకు విడుదల చేశారు.

# త్యాగాలకు గుర్తింపు

## నామినేటెడ్ పదవుల పంపకం.. ఆరంభం

### ఉమ్మడి పశ్చిమను వరించిన అదృష్టం

- ట్రైకార్ చైర్మన్‌గా బొరగం, వినియోగదారుల రక్షణ కౌన్సిల్ చైర్మన్‌గా సుజాత, ఏపీఐఐసీ చైర్మన్‌గా రామరాజు, టూరిజం డైరెక్టర్‌గా వినోద్
- వెయిటింగ్‌లో అనేక మంది సీనియర్లు
- రెండో జాబితా కోసం ఇప్పటి నుంచే టెన్షన్
- నేడు సీఎం చంద్రబాబుతో కొత్త చైర్మన్‌ల భేటీ

(భీమవరం-ఆంధ్రజ్యోతి): నామినేటెడ్ పదవుల కోసం కళ్ళు కాయలు కాచేలా చాన్నాళ్ళుగా ఎదురు చూస్తున్న వారిలో కొందరికి మంగళవారం అదృష్టం లభించింది. పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాలకు చెందిన పలువురికి పదవులు లభించాయి. తొలిదశలో మాజీ మంత్రి పీతల సుజాతను ఏపీ రాష్ట్ర వినియోగదారుల రక్షణ కౌన్సిల్ చైర్మన్ గాను, పశ్చిమ గోదావరి జిల్లా టీడీపీ అధ్యక్షుడు మంతెన రామరాజును ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక వసతుల కల్పన కార్పొరేషన్(ఏపీఐఐసీ) చైర్మన్ గాను, పోలవరం నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాస్‌ను ఏపీ ట్రైకార్ చైర్మన్ గాను నియమించారు. కైకలూరు నియోజకవర్గం ముదినేపల్లికి చెందిన కొడాలి వినోద్‌కుమార్‌కు ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి వరించింది. నామినేటెడ్ పదవుల భర్తీకి నెలన్నర క్రితమే ప్రభుత్వపరంగా కసరత్తు ఆరంభమైంది. గడిచిన ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ, జనసేన కూటమిగా ఏర్పడి సీట్ల కేటాయింపులో ఎందరో త్యాగాలకోర్చారు. పార్టీ ఆదేశాలకు తలొగ్గారు. ఐదేళ్లపాటు కష్టపడి ఆర్థికంగా, మానసికంగా ఒత్తిడికి గురైన వారెందరో. అందరికీ తగు విధంగా గుర్తించి గౌరవిస్తామని సీఎం చంద్రబాబు ఇచ్చిన మాటను నిలబెట్టుకునే క్రమంలో మంగళవారం తొలి నామినేటెడ్ జాబితాను విడుదల చేశారు.

### బొరగం త్యాగానికి దక్కిన గౌరవం

గడిచిన ఎన్నికల్లో పోలవరం స్థానం నుంచి టీడీపీ పక్షాన నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ బొరగం శ్రీనివాస్ పోటీ చేయాలని భావించారు. పొత్తులో భాగంగా ఈ స్థానాన్ని జనసేనకు కేటాయించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తగు రీతిలో గౌరవిస్తామని అప్పట్లోనే పార్టీ అధినేత చంద్రబాబు బొరగంకు భరోసా ఇచ్చారు. అన్నట్టుగానే గిరిజన సంక్షేమానికి అత్యంత కీలకమైన ట్రైకార్ చైర్మన్ పదవిని కట్టబెట్టారు. వాస్తవానికి బొరగంకు ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవి లభిస్తుందని ప్రచారం సాగింది. గతంలో ఇదే నియోజకవర్గానికి చెందిన వైసీపీ ఎమ్మెల్యే బాలరాజుకు కమిషన్ చైర్మన్ పదవిని అప్పగించారు. అదే పదవి బొరగంకు దక్కే అవకాశం ఉందని ప్రచారం సాగినా చివరకు ట్రైకార్ చైర్మన్ పదవి కేటాయించారు. పార్టీకోసం క్రమశిక్షణ కలిగిన సైనికుడిగా త్యాగాలకోర్చి జనసేన పక్షాన చిర్రి బాలరాజును గెలిపించడంలో ఆయన కృషి కలిసొచ్చింది.

### సిట్టింగ్ స్థానాన్ని వదులుకుని..



గడిచిన ఎన్నికల్లో నర్సాపురం పార్లమెంట్ స్థానాన్ని అప్పటి సిట్టింగ్ ఎంపీ రఘురామకృష్ణరాజు ఆశించినప్పటికి, అది దక్కకపోవడంతో ఉండి ఎమ్మెల్యే టిక్కెట్‌ను కేటాయించారు. అప్పటి సిట్టింగ్ ఎమ్మెల్యే మంతెన రామరాజు ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రచారం చేస్తున్నారు. అయితే అధిష్ఠానం ఆదేశాల మేరకు సీటును త్యాగం చేశారు. రామరాజు భవిష్యత్‌కు చంద్రబాబు భరోసా ఇచ్చారు. దీనికి కట్టుబడి ఇప్పుడు రాష్ట్రంలోనే కీలకమైన ఏపీఐఐసీ చైర్మన్ పదవి కట్టబెట్టారు. రామరాజు వైసీపీ హవా వున్న 2019లోనే ఉండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. త్యాగంతోనే కార్పొరేషన్ పదవి దక్కింది.

### సుజాతను వరించిన అదృష్టం

మాజీ మంత్రి పీతల సుజాతకు అదృష్టం కలిసొచ్చింది. ఆమె 2004లో ఆచంట ఎమ్మెల్యేగా, 2014లో చింతలపూడి ఎమ్మెల్యేగాను గెలుపొంది, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రిగా సేవలందించారు. గడిచిన ఎన్నికల్లో చింతలపూడి నుంచి పోటీకి ప్రయత్నించినా మాదిగ, మాల సామాజిక వర్గాల సమతుల్యతను దృష్టిలో పెట్టుకుని ఆమెను కాదని రోషన్‌కుమార్‌కు టికెట్ ఇచ్చారు. అయినా సుజాత పార్టీ ఆదేశాల ప్రకారం మంగళగిరిలో లోకేశ్ పక్షాన ప్రచారంలో పాల్గొన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయం నుంచి వైసీపీపై తరచూ విరుచుకుపడేవారు. ఇవన్నీ ఆమెకు కలిసి రావడమే కాకుండా పార్టీకి మొదటి నుంచి విధేయురాలిగా ఉండడం, ఎస్సీ సామాజికవర్గానికి చెందిన మహిళా నేతై ఉండడం ఆమెకు మంచి మార్కులు లభించాయి.

### టూరిజం డైరెక్టర్‌గా వినోద్



ముదినేపల్లికి చెందిన కొడాలి వినోద్‌కుమార్‌కు ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో డైరెక్టర్‌గా నియమించి తగు ప్రాధాన్యత ఇచ్చారు. పార్టీకే అంకితమై పనిచేస్తున్న బీసీ వర్గానికి చెందిన వినోద్‌కు ఈ ఛాన్స్ దక్కడం విశేషం. కార్పొరేషన్ల చైర్మన్‌లుగా ఎంపికైన వారందరితో బుధవారం సీఎం చంద్రబాబు తన స్వగృహంలో భేటీ కానున్నారు. వీరందరికీ దిశ, దశ నిర్దేశం చేయడమే కాకుండా మలి విడత జాబితా ఎలా ఉండబోతుందో సంకేతాలు ఇచ్చే అవకాశం ఉంది.

### త్యాగాలకోర్చి.. ఎన్నో ఆశలతో..

గడిచిన ఐదేళ్లలో పార్టీనే నమ్ముకుని నిత్యం వైసీపీతో యుద్ధం చేయడమే కాకుండా అక్రమ కేసులకు వెరవకుండా, ధైర్యం సడలకుండా పనిచేసిన నేతలు, కార్యకర్తలు ఉమ్మడి పశ్చిమలో ఎందరో ఉన్నారు. గడిచిన ఎన్నికల్లో పొత్తు ధర్మం పాటించడమే కాకుండా త్యాగాలకోర్చిన వారు మరెందరో. ఉంగుటూరు నుంచి పోటీ చేయాలనుకున్న ఆ స్థానాన్ని జనసేనకు కేటాయించి అక్కడి నుంచి పత్సమట్ల ధర్మరాజును గెలిపించే బాధ్యతను మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులుకు అప్పగించారు. మీకు భవిష్యత్తులో ఎమ్మెల్సీ లేదా అత్యంత గౌరవమైన పదవి కట్టబెట్టడమే కాకుండా పార్టీ అన్నింటా సానుకూలంగా ఉంటుందంటూ టీడీపీ అధినాయకత్వం ప్రకటించింది. ఏలూరు జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు కొనసాగించాల్సిందిగా గన్నిని కోరింది. ఇప్పుడు ఎమ్మెల్సీ అవకాశాల కోసం గన్ని ఎదురు చూస్తున్నారు. తాడేపల్లిగూడెం నుంచి పోటీ చేసేందుకు, పార్టీనే నమ్ముకుని నిత్యం కష్టపడ్డారు నియోజకవర్గ కన్వీనర్ వలవల బాబ్జి. కాని ఈ స్థానాన్ని జనసేనకు కేటాయించడంతో పోటీ చేసే అవకాశం లేక బాబ్జీ ఆనాడు త్యాగాలకోర్చారు. తొలుత కార్పొరేషన్ పదవితోపాటు ఆ తర్వాత ఎమ్మెల్సీ ఇస్తామని టీడీపీ అధినేత భరోసా ఇచ్చారు. కార్పొరేషన్ పదవి ఇచ్చేందుకు అధిష్ఠానం నిర్ణయించినప్పటికీ ఆయన సున్నితంగా తిరస్కరించినట్లు సమాచారం. ఎప్పటికైనా ఎమ్మెల్సీ పదవినే ఆయన కోరినట్లు తెలిసింది. నరసాపురం నియోజకవర్గాన్ని జనసేనకు కేటాయించడంతో అక్కడ టీడీపీ నుంచి పోటీ చేయాలని ఆశించిన పార్టీ కన్వీనర్ రామరాజు, మాజీ ఎమ్మెల్యే మాధవనాయుడు, కొవ్వలి నాయుడుకు అధికారంలోకి వచ్చిన వెంటనే పెద్ద పీట వేస్తామంటూ టీడీపీ నాయకత్వం భరోసా ఇచ్చింది. మాధవనాయుడిని చంద్రబాబు పిలిపించుకుని దిశా నిర్దేశం చేశారు. మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు వైసీపీని వీడి జనసేనలో చేరారు. వీరంతా నాయకర్ విజయానికి కృషి చేశారు. తొలి జాబితాలో మాత్రం వీరికి అవకాశం రాలేదు. భీమవరంలో జనసేన నుంచి అంజిబాబు టిక్కెట్టు దక్కించుకుని విజయం సాధించారు. కష్టపడి నాయకులంతా ఏ పదవి వస్తుందా అని ఎదురుచూస్తున్నారు. జాబితాలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, పార్టీ కోశాధికారి మెంటే పార్థసారధి, రాష్ట్ర కార్యదర్శి కోళ్ళ నాగేశ్వరరావు ఉన్నారు. జనసేన జిల్లా అధ్యక్షులు కొటికలపూడి చినబాబుకు ఏదొక పదవి వస్తుందని ఆశిస్తున్నారు. నిడదవోలు నుంచి పలుమార్లు గెలిచిన సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు సైతం ఈ స్థానాన్ని గత ఎన్నికల్లో జనసేనకు కేటాయించడంతో ఆయన త్యాగానికి తలొగ్గారు. ఇలా సీనియర్లు పొత్తు ధర్మానికి కట్టుబడి పోటీ నుంచి వైదొలిగి త్యాగానికే సిద్ధపడ్డారు. వీరందరూ అవకాశాల కోసమే వెయిటింగ్‌లో ఉన్నారు. ఎవరైతే పొత్తులో భాగంగా పోటీ చేసే అవకాశం కోల్పోయి ఉన్నారో వారందరికీ కచ్చితంగా ఏదో రూపంలో న్యాయం చేస్తామన్న టీడీపీ భరోసా రెండో జాబితాలోనైనా నెరవేరుతుందేమోనన్న ఆశతోనే ఈ నేతలు, కేడర్ ఉన్నారు.

### కష్టానికి తగిన ఫలితం



పార్టీని నమ్మి కష్టించి పనిచేస్తే పార్టీ అధినేత చంద్రబాబు తప్పక గుర్తిస్తారు. అవసరం వచ్చినప్పుడు తగిన గౌరవం ఆయనే కల్పిస్తారు. గత ఎన్నికల్లో నాకు సీటు కేటాయించకపోయినా ఏం బాధపడలేదు. పార్టీ విజయం కోసం నాయకత్వం చెప్పినట్టే వ్యవహరించి ప్రచారంలోనూ పాల్గొన్నా. పడిన కష్టానికి నామినేటెడ్ పదవి ఇచ్చి ఆదరించారు. పార్టీ క్రియాశీలక వ్యవహారాల్లోను, ప్రభుత్వ విధానాల్లోను పాలు పంచుకునే అవకాశం కల్పించారు. నేనెప్పటికి సీఎం చంద్రబాబు, లోకేశ్‌కు విధేయురాలినే. నామినేటెడ్ పదవి కల్పించిన ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు కృతజ్ఞతలు. భువనేశ్వరి ఆశీస్సులు లభించడం శుభపరిణామం.

– పీతల సుజాత, రాష్ట్ర వినియోగదారుల రక్షణ కౌన్సిల్ చైర్మన్

### పనిచేసే వారికి గుర్తింపు



టీడీపీ అధినేత చంద్రబాబు ఏ పదవి ఇచ్చినా సంతోషంగా స్వీకరిస్తా. త్యాగానికి తగిన ఫలితం దక్కింది. పార్టీ కోసం పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుంది. అందుకు నేనే ఉదాహరణ. ట్రైకార్ చైర్మన్‌గా నియమించడం సంతోషంగా వుంది. చంద్రబాబుకు కృతజ్ఞతలు. క్రమశిక్షణ గల కార్యకర్తగా పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తా. క్షేత్రస్థాయిలో ప్రతి కార్యకర్తను కలుపుకుని అందరి సహకారం, సమన్వయంతో ముందుకు సాగుతా.

– బొరగం శ్రీనివాస్, ఏపీ ట్రైకార్ చైర్మన్

- వైసీపీ హయాంలో మూలనపడ్డ ప్రాజెక్టు
- కూటమి అధికారంలోకి రాగానే మళ్లీ కదలిక
- పాలకొల్లు నుంచి నరసాపురానికి పొడిగింపు
- మూడు పురపాలక సంఘాలకు స్వచ్ఛమైన నీరు

## వాటర్ పైప్‌లైన్ ప్రాజెక్టుకు పచ్చ జెండా



నరసాపురం, సెప్టెంబరు 24 : ప్రజారోగ్యాన్ని పరిగణనలోకి తీసుకుని కూటమి ప్రభుత్వం ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించాలని నిర్ణయించింది. గతంలో అధికారంలో ఉన్నప్పు డు ప్రతిపాదించిన పైప్‌లైన్ ప్రాజెక్టును మళ్లీ తెరపైకి తెచ్చిం ది. రూ.226 కోట్లతో అప్పట్లో నిడదవోలు, తణుకు, పాలకొల్లు పురపాలక సంఘాలకు విజ్జేశ్వరం నుంచి నేరుగా పైప్‌లైన్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని నిర్ణయించి టెండర్లను ఆహ్వానించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ ప్రాజెక్టు మూలనపడింది. మళ్లీ కూటమి దీనిని తెరపైకి తెచ్చింది. పాలకొల్లు వరకే పరిమితమైన ఈ ప్రాజెక్టును కొత్తగా నరసాపురం వరకు పొడిగించారు. దీనికి సంబంధిం చిన ప్రతిపాదనలు పురపాలక ఆధీనంలోని పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లు సిద్ధం చేస్తున్నారు. నిడదవోలు పంట కాల్వ వల్ల ఎక్కడ తాగునీటి కొరత లేదు. కాల్వ చాలాచోట్ల కలుషిత కోరాల్లో చిక్కుకోవడం వల్ల ఆ నీటినే చెరువులకు నింపుకుని తాగాల్సి వస్తుంది. దీనివల్ల ప్రజలు అనారోగ్య బారిన పడుతు న్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి. డెల్టాలో అత్యధిక మందికి కిడ్నీ, లివర్‌కు సంబంధించిన వ్యాధులకు కలుషిత నీరే కారణమన్న ఆరోపణలు లేకపోలేదు. రాష్ట్ర విభజన తర్వాత వీటన్నింటిని అధ్యయనం చేసిన అప్పటి కూటమి ప్రభుత్వం పట్టణ ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించాలని నిర్ణయించింది. దీనికి అనుగుణంగా ఏఐబీ బ్యాంకు ఆర్థిక సహకారంతో తణుకు, నిడదవోలు, పాలకొల్లు పట్టణాలకు ముందుగా విజ్జేశ్వరం నుంచి పైప్‌లైన్ వేయాలని ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ప్రాజెక్టులో భాగంగా గోదావరి రిజర్వాయర్‌లో నుంచి పాలకొల్లు వరకు మెయిన్ పైప్‌లైన్లు వేసి, మధ్యలో నిడదవోలు, తణుకు పురపాలక సంఘాలకు పైప్ లైన్ల ద్వారానే నీటిని మళ్లించాలని ప్రతిపాదించారు. ఈ ప్రాజెక్టు అమల్లోకి వస్తే కాల్వలోని నీటిని రిజర్వాయర్‌లోకి తోడుకోవాల్సిన అవసరం ఉండదు. గోదావరి రిజర్వాయర్ నుంచి నేరుగా నీరు రావడం ఎక్కడ కలుషిత బారిన పడదు. దీనివల్ల ప్రజలు అనారోగ్యాలకు చెక్ పెట్టవచ్చునది అప్పటి ప్రాజెక్టు లక్ష్యం, దీనికి అన్ని సిద్ధం చేసి టెండర్లు పిలిచారు. కానీ ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును మూలనపెట్టింది.

### మళ్లీ తెర మీదకు

కూటమి అధికారంలోకి రాగానే జిల్లాలోని ప్రజల తాగు నీటి ఇబ్బందులను గుర్తించి మళ్లీ ఈ ప్రాజెక్టును తెర మీదకు తీసుకొచ్చింది. జిల్లాలో తణుకు, పాలకొల్లుతోపాటు నరసాపురం వరకు పైప్‌లైన్లను పొడిగించనున్నారు. దీనివల్ల మునిసిపాల్టీలు గతంలో మాదిరిగా పంట కాల్వలో నుంచి నీటిని మోటార్ల ద్వారా రిజర్వాయర్‌లోకి తోడుకోవాల్సిన పని ఉండదు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులు సిద్ధం చేస్తున్నారు. దీనిపై నరసాపురం వాటర్‌వర్క్స్ ఏఈ సునీల్ వివరణ ఇస్తూ గతంలో పాలకొల్లు వరకే ఈ ప్రాజెక్టును ప్రతిపాదించారు. ఇప్పుడు నరసాపురం వరకు పొడిగించారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు.

నేటి నుంచి ఇసుక సరఫరా.. తొలగిన అవాంతరాలు

స్ట్రీట్ ఫుడ్.. తింటున్నారా?
తస్మాత్ జాగ్రత్త.. వాడిన నూనెలతోనే మళ్లీ వంటలు.. కల్తీ పదార్థాలతో రోగాలు
కానరాని శుభ్రత .. కొరవడిన తనిఖీలు
7

## పశ్చిమ ప్రగతికి.. స్వర్ణాంధ్ర-2047



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ నాగరాణి

### ప్రజలు భాగస్వాములు కావాలి : కలెక్టర్

భీమవరం టౌన్, సెప్టెంబరు 24: స్వర్ణాంధ్ర-2047 విజన్‌కు అనుగుణంగా జిల్లాలో అభివృద్ధి నివేదిక రూపొందించనున్నారు. ప్రజాభిప్రాయం సేకరించి వచ్చే నెల 15న ప్రభుత్వానికి నివేదిక అందించనున్నారు. ఇప్పటికే జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలు సమీక్షలు నిర్వహించాయి. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు, మౌలిక వసతులు, ఆరోగ్యం, ఆదాయం, పర్యావరణ వంటి అంశాలపై ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ప్రధానంగా వైద్య ఆరోగ్యం, ఐసీడీఎస్, మెప్మా, డీఆర్‌డీఏ, మున్సిపాల్టీ, రెవెన్యూ, వ్యవసాయం, మత్స్య, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, నీటిపారుదల శాఖల అధికారులు జిల్లా సమగ్రాభివృద్ధిపై నివేదికలు సమర్పించనున్నారు. 2024 నుంచి 2029 వరకు జిల్లాలో చేపట్టాల్సిన అభివృద్ధిపై ప్రణాళికలు రూపొందిస్తారు. అందులో భాగంగానే ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, వాణిజ్య సంస్థలు, మేధావులు, నిపుణుల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించనున్నా రు. సాధారణ పౌరులు సలహాలు, సూచనలు అందించేందు వెబ్‌సైట్‌ను ఏర్పాటుపై కలెక్టర్ నాగరాణి సమీక్షించారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.

స్వర్ణాంధ్ర - 2047 ప్రాముఖ్యతపై పాఠశాల, కళాశాల స్థాయిలో వక్తృత్వ, క్విజ్ పోటీలు, చర్చాగోష్టులు నిర్వహించనున్నారు. గ్రామ పంచాయతీస్థాయిలో గ్రామ సభలు నిర్వహించి ప్రజల సూచనలు, సలహాలను స్వీకరించి వ్యవసాయ, ఉద్యాన, మత్స్య రంగాల విస్తరణ, దిగుబడులు, రానున్న రోజుల్లో అంతర పంటల సాగు, ఆదాయం పెంపు, ప్రకృతి సాగు విస్తీర్ణం పెంపు, తదితర అంశాలు, పారిశ్రామిక, పర్యాటక రంగ, ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్ల స్థాపన, వంటి అంశాలను ప్రణాళికలో జోడించారు.

### క్యూఆర్ కోడ్ ఏర్పాటు

ప్రజల నుంచి ప్రజాభిప్రాయ సేకరణకు 11 ప్రశ్నలతో కూడిన క్యూ ఆర్ కోడ్‌ను అందుబాటులో ఉంచారు. స్మార్ట్‌ఫోన్‌తో కోడ్‌ను స్కాన్ చేసి ప్రజల అభిప్రాయాలు తెలియజేయవచ్చు. ఒకటి నుంచి పది వరకు ప్రశ్నలు ఉంటాయి. కనిష్ఠంగా ఒక ప్రశ్నను, గరిష్ఠంగా మూడు ప్రశ్నలను ఎంచుకోవాలి. ఏవైనా సూచనలు/ఆలోచనలను నమోదు చేయాలి. (మూడు వేల పదాలకు మించకూడదు) తర్వాత సబ్మిట్‌పై క్లిక్ చేయాలి. ముఖ్యమంత్రి ఫొటోతో సంతకం చేసిన సర్టిఫికెట్ మొబైల్ లేదా కంప్యూటర్‌లో డౌన్‌లోడ్ అవుతుంది.

### స్వర్ణాంధ్ర సాధనలో భాగస్వాములు కావాలి

స్వర్ణాంధ్ర 2047 సాధనలో ప్రజలు, విభిన్న రంగాల్లో విశిష్ట ప్రతిభావంతులు, సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు సూచనలు ఇవ్వడం ద్వారా భాగస్వాములు కావాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు. స్మార్ట్ ఫోన్ ద్వారా లింక్‌తో వచ్చే క్యూర్ కోడ్ స్కాన్ చేసి ప్రశ్నావళి పూర్తి చేయడంతో పాటు సూచనలు ఇవ్వాలని సూచించారు.

## ఉద్యోగ భద్రత కల్పించండి

### ప్రభుత్వ మద్యం దుకాణ సిబ్బంది వినతి

### భీమవరం ఐఎంఎఫ్‌ఎల్ డిపో వద్ద నిరసన ప్రదర్శన



ప్రభుత్వ మద్యం దుకాణ సిబ్బంది నిరసన ప్రదర్శన

ఉండి, సెప్టెంబరు 24: ప్రభుత్వం అక్టోబరు 1 నుంచి నూతన మద్యం విధానం అమలు చేయనుంది. ప్రభుత్వం మద్యం దుకాణాలో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఏపీ స్టేట్ బేవరేజస్ కార్పొరేషన్ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా నాయకులు తాడి శివ, దుర్గరావు కోరారు. ప్రభుత్వం మద్యం దుకాణాలలో పనిచేస్తున్న సిబ్బంది ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ఛలో భీమవరం ఐఎంఎఫ్ఎల్ డిపో కార్యక్రమం మహదేవపట్నం మద్యం డిపో వద్ద మంగళవారం నిర్వహించారు. గత ఐదేళ్లుగా ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేస్తున్నామని నూతన మద్యం పాలసీ వల్ల తమ కుటుంబాల రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన విధానానికి తాము వ్యతరేకం కాదని తమకు ఇతర శాఖల్లో ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరుతున్నామన్నారు. అనంతరం మద్యం డిపో వద్ద నిరసన తెలిపి సీఐ పద్మజకు వినతిపత్రం అందించారు. సీఐ పద్మజ మట్లాడుతూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టి తీసుకువెళతామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ప్రకాష్ రెడ్డి, క్రాంతి, రాజు, వినోద్, పెద్దిరాజు, ఉదయ్ కిరణ్ గౌడ్, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సూపర్‌వైజర్లు, సేల్స్‌మన్ పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య సంరక్షణ అవసరం

» జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం టౌన్/తణుకు/అత్తిలి, సెప్టెంబరు 24 : పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య సంరక్షణ ఎంతో ముఖ్యమని కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా సోమ, మంగళవారాల్లో జిల్లా వ్యాప్తంగా ఏడు వైద్య శిబిరాలను నిర్వహించి 1,074 మంది పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. మొదటి రోజు సోమవారం భీమవరం మున్సిపల్ కార్యాలయంలో, ఏరియా హాస్పిటల్స్ తాడేపల్లిగూడెం, పాలకొల్లు, నర్సాపురం, ఆకివీడు, పెనుగొండలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలల్లో 505 మందికి, రెండో రోజు మంగళవారం భీమవరం ప్రభుత్వాసుపత్రితో పాటు మిగతా ఏరియా హాస్పిటల్స్‌లో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాల్లో 569 మందికి వైద్య పరీక్షలను నిర్వహించామన్నారు. రిపోర్టులు ఆధారంగా వారికి వైద్య సహాయం అందిస్తారన్నారు. ప్రతి విభాగంలో స్పెషలిస్ట్ డాక్టర్లను అందుబాటులో ఉంచామన్నారు. మహిళావ్యాధులకు గైనకాలజిస్టులను, జనరల్ మెడిసిన్, డెర్మటాలజీ, ఆర్థోపెడిక్, ఈఎన్‌టీ, ఆప్తమాలజీ విభాగాలలో నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉన్నారన్నారు. తణుకులో జరిగిన వైద్య శిబిరంలో ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెలగల అరుణ, వైద్యులు పాల్గొన్నారు.

### విధి నిర్వహణలో అలసత్వం సహించను

అత్తిలి మండలం మంచిలి పీహెచ్‌సీని కలెక్టర్ నాగరాణి ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. పేదలకు అందించే వైద్యంలో అలసత్వాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. మంచిలి పీహెచ్‌సీపై అనేక ఆరోపణలు ఉన్నాయని వాటిని చక్కదిద్దుకోకపోతే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. డీఎంహెచ్‌వో మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కె.పెంటపాడులో స్వచ్ఛతా హీ సేవ



కె. పెంటపాడులో నాయకులు, అధికారుల ర్యాలీ

పెంటపాడు/తాడేపల్లిగూడెం అర్బన్ /ఇరగవరం, సెప్టెంబరు 24 : ప్రజలు తమ ఇంటితో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గంధం సతీష్ అన్నారు. మంగళవారం కే.పెంటపాడులో సర్పంచ్ పీతల సత్యనారాయణ అధ్యక్షతన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. నరాలశెట్టి సంతోష్‌కుమార్, మల్లెల ప్రసాద్, యిమ్మంది లక్ష్మయ్య, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

• వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ దినేష్ శంకర్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛతా హీ సేవలో భాగంగా మంగళవారం నిట్ ఇండోర్ స్టేడియం ప్రాంగణంలో మొక్కలు నాటారు. డీన్‌లు డాక్టర్ టి.కురుమయ్య, డాక్టర్ వీరేష్‌కుమార్, అసోసియేట్ డీన్‌లు డాక్టర్ కిరణ్ తీపర్తి, డాక్టర్ వి.సందీప్, ఆచార్యులు డాక్టర్ సునీల్, నిట్ ఆసుపత్రి వైద్యాధికారి ధర్మతేజ, సాస్ అసిస్టెంట్లు శ్రీనివాస్, సంధ్యారాణి పాల్గొన్నారు.

• పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంపీడీవో ఎ. శ్రీనివాస్ అన్నారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఇరగవరంలో నీటి వనరులు శుభ్రపరచటంపై అవగాహన కార్యక్రమం నిర్వహించి అనంతరం స్వచ్ఛతపై అవగాహన ర్యాలీ చేపట్టారు.

## ఘనంగా 'ఎన్ఎస్ఎస్' దినోత్సవం

భీమవరం ఎడ్యుకేషన్/తణుకు/పాలకొలు అర్బన్/పాలకోడేరు/గణపవరం, సెప్టెంబరు 24 : గాంధేయ విధానాలతో గ్రామాలను అభివృద్ధి పరచడంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ముందుండాలని సంఘసేవకులు ఆరేటి ప్రకాష్, వడుపు గోపి, ఎంవీ రామభద్రిరాజు, అరసవల్లి సుబ్రహ్మణ్యం, చెరుకువాడ రంగసాయి అన్నారు. భీమవరంలోని ఆర్‌ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. అరసవల్లి చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ సుబ్రహ్మణ్యం పేద విద్యార్థులకు ఉచిత యూనిఫారములు అందజేశారు. భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.జగపతిరాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీ మురళీకృష్ణంరాజు ఆధ్వర్యంలో తణుకులో ఎస్‌కేఎస్‌డీ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ యు. లక్ష్మీసుందరీబాయ్ ఆధ్వర్యంలో పాలకొల్లులో ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వీకే మల్లేశ్వరరావు అధ్యక్షతన ముఖ్య అతిథిగా డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో, పాలకోడేరు మండలం పెన్నాడ గ్రామంలోని భీమవరం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ కె. సురేష్ ఆధ్వర్యంలో, గణపవరంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిర్మలకుమారి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ దినోత్సవం నిర్వహించాచు.

## 'ఏఎస్ఎన్ఎం'లో అతిథి అధ్యాపక పోస్టులు

పాలకొల్లు, సెప్టెంబరు 24 :స్థానిక ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్, పొలిటికల్ సైన్స్, ఎకనామిక్స్ సబ్జెక్ట్ బోధించేందుకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులను ఈనెల 27వ తేదీ లోపు కళాశాల కార్యాలయంలో అందజేయాలని ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి తెలిపారు. ఇతర వివరాలకు 70136 29841 నంబరులో సంప్రదించాలని తెలిపారు

## ప్రతి ఒక్కరూ నాణేల చరిత్ర తెలుసుకోవాలి

పాలకొల్లు అర్బన్, సెప్టెంబరు 24 : వాణిజ్యపరంగా అవసరమైన నాణేలు వాటి చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవలసిన అవసరం ఉందని ప్రముఖ నాణెముల పరిశోధకులు రావినూతన సాయిశ్రవణ్ అన్నారు. స్థానిక లయన్స్ క్లబ్‌లో యూత్ హాస్టల్స్ లయన్స్ క్లబ్‌లు సంయుక్తంగా నిర్వహించిన స్టాంపులు, నాణెముల ప్రదర్శన ముగింపు కార్యక్రమం సోమవారం రాత్రి జరిగింది. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో స్టాంపులు, నాణేలు ప్రదర్శించిన పలు జిల్లాలకు చెందిన వారిని ఘనంగా సత్కరించారు. లయన్స్ ప్రెసిడెంట్ డాక్టర్ కె.జయ భారతరెడ్డి, శ్రీకాకొల్లు కామేశ్వరరావు, ఛైర్మన్ కారుమూరి సూర్యనారాయణ, కోశాధికారి నూలి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లు ఖాళీ చేసేందుకు గడువు ఇవ్వండి

ఆకివీడురూరల్,సెప్టెంబరు 24 :తాము ఇళ్లు ఖాళీ చేసేందుకు ఆరు నెలల గడువు ఇవ్వండి అంటూ అయిభీమవరం వెంకయ్యవయ్యేరు కాల్వ గట్టు నివాసితులు డిప్యూటీ తహసీల్దార్ ఫరూఖ్‌కు వినతి పత్రం అందజేశారు. 40 ఏళ్లు నివసిస్తున్నవారికి ఇప్పటికిప్పుడు ఇళ్లు ఖాళీ చేసి వెళ్ళలేమని, కొంతమందికి మాత్రమే స్థలాలు ఇచ్చారని, ఆ స్థలాలు బురదలో కూరుకుపోతున్నాయన్నారు. సీపీఎం నాయకులు తవిటి నాయుడు, బొడ్డుపల్లి రాంబాబు, సందక సూరిబాబు, కృష్ణవేణి, దొడ్డిపద్మ, బి.నరేష్, నెల్లి అప్పారావు, ఎస్.అప్పారావు, సాయిరాం, మిద్దె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## చేతివృత్తుల ప్రోత్సాహానికి 'అర్బన్ మార్కెట్'

తాడేపల్లిగూడెం అర్బన్, సెప్టెంబరు 24 : చేతి వృత్తులను ప్రోత్సహించేలా ప్రభుత్వం అర్బన్ మార్కెట్‌ను నిర్వహిస్తోందని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పట్టణంలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అర్బన్ మార్కెట్ దుకాణాలను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. వినియోగదారులకు తక్కువ ధరకే వస్తువులు రావడంతో పాటు చేతి వృత్తిదారులు ఆర్థికంగా రాణించేందుకు మార్కెట్ ఉపయోగపడుతుందన్నారు. మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 'డాక్టర్ అంబేడ్కర్ జాతీయ నాయకుడు'

ఆకివీడు, సెప్టెంబరు 24 : డాక్టర్ అంబేడ్కర్ జాతీయ నాయకుడు అనే విషయాన్ని గుర్తెరగాలని నగర పంచాయతీ 17వ వార్డు ఇన్‌చార్జి కారెంపూడి సుమంత్, దళిత నాయకుడు మద్దా నరేష్ అన్నారు. మంగళవారం బీసీ,ఎస్సీ,ఎస్టీ నేతలు ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణరాజుకు మద్దతుగా ర్యాలీ నిర్వహించి దూషణలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలంటూ పోలీసులకు వినతిపత్రం అందజేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ నేతలు ఉన్నారు.

## పెట్రోల్ బంక్‌లో విజిలెన్స్ అధికారుల తనిఖీ

భీమవరం క్రైం, సెప్టెంబరు 24 : పెట్రోల్ బంకులో వినియోగదారులకు సరైన సౌకర్యాలు లేవని, అక్కడ అనేక అవకతవకలు జరుగుతున్నాయని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా విజిలెన్స్ ఎస్పీ వి.శ్రీరాంబాబుకు అందిన సమాచారంతో విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. భీమవరం మండలం గుట్లపాడులో ఉన్న శ్రీబండి ముత్యాలమ్మ ఫిల్లింగ్ స్టేషన్‌ను విజిలెన్స్ డీఎస్పీ ఎస్.వెంకటేశ్వరరావు, సీఐ పి.శివరామకృష్ణ, లీగల్ మెట్రాలజీ ఎ.సి.నాగరాజారావు, ఏఎస్‌వో రవిశంకర్, సేల్స్ ఆఫీసర్ సురేందర్ మంగళవారం తనిఖీలు చేశారు. స్టాక్‌లలో తేడాలు ఉండడాన్ని గుర్తించారు. మరుగుదొడ్ల పరిస్థితి సంతృప్తికరంగా లేదని, గాలి యంత్రం పనిచేయడం లేదని, డీలర్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినా అవి పని చేయడం లేదని గుర్తించారు. ఆయిల్ నమూనాలను సేకరించి కల్తీ విశ్లేషణ కోసం ల్యాబ్‌లకు పంపించామని అధికారులు తెలిపారు.


నాగిడిపాలెం గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పులపర్తి అంజిబాబు


నరసాపురం పట్టణంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలందిస్తున్న టీడీపీ నాయకులు


గణపవరం సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు

# ప్రజలు మెచ్చేలా కూటమి వంద రోజుల పాలన

» ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ

పోడూరు, సెప్టెంబరు 24 : మార్పు కోరుకున్న ప్రజలు మెచ్చేలా కూటమి ప్రభుత్వం వంద రోజులు పాలన సాగిందని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. మంగళవారం గుమ్మలూరులో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమ సభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమానికి సర్పంచ్ గొట్టుముక్కల సోనియారమేష్ అధ్యక్షత వహించారు. సభలో ఎంపీపీ సబ్బితి సుమంగళి, తహసీల్దార్ మహ్మద్ సయ్యద్ ఫాజిల్ తదితరులు పాల్గొన్నారు.

• భీమవరం రూరల్ : ప్రజాసమస్యల పరిష్కారానికి సీఎం, డిప్యూటీ సీఎం రూపొందించి అమలు చేస్తున్న కార్యక్రమం 'ఇది మంచి ప్రభుత్వం' అని ఎమ్మెల్యే పులపర్తి అంజిబాబు అన్నారు. భీమవరం మండలం నాగిడిపాలెం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడారు. టీడీపీ రాష్ట్ర నాయకులు మెంటే పార్థసారథి, కోళ్ళ నాగేశ్వరరావు, జనసేన పట్టణ అధ్యక్షుడు చెనమల్ల చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు మోకా శ్రీనివాస్, కార్యదర్శి కత్తుల నీలేంద్ర, మాజీ ఎంపీపీ బర్రె నెహ్రూ, తదితరులు పాల్గొన్నారు.

• తాడేపల్లిగూడెం రూరల్ :అరుగొలనులో సర్పంచ్ పీతల బుచ్చిబాబు అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడారు. 2014-19 మధ్య ఇళ్ల నిర్మాణం పూర్తిచేసి బిల్లులు రాని లబ్ధిదారులకు మొత్తం రూ.2.76 కోట్ల నిధులు విడుదల చేసేందుకు ప్రభుత్వం అంగీకరించిందన్నారు. టీడీపీ ఇన్‌చార్జ్ వలవల బాబ్జి మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తుందన్నారు. బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ, టీడీపీ జనసేన మండల అధ్యక్షులు పరిమి రవికుమార్, ఎ.ప్రసాద్ , నాయకులు పాల్గొన్నారు.

• నరసాపురం టౌన్ : పట్టణంలోని పలు వార్డుల్లో టీడీపీ నాయకులు జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, కొప్పాడ రవి, సంకు భాస్కర్‌లు తమ వార్డుల్లో వంద రోజుల పాలనపై మంగళవారం ఇంటింటికి వెళ్లి వంద రోజుల పాలన కరపత్రాలు పంపిణీ చేశారు.

• గణపవరం:కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నాయకత్వంలో మూడు నెలలలో అద్భుత పాలన అందించినట్లు ఎమ్మెల్యే ధర్మరాజు అన్నారు. ఇది మన మంచి ప్రభుత్వం కార్యక్రమం గణపవరం, చిలకంపాడు గ్రామాల్లో మంగళవారం నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షుడు ఇందుకూరి రామకృష్ణంరాజు, గణపవరం పట్టణ టీడీపీ అధ్యక్షుడు కూసంపూడి సురేంద్రకుమార్‌రాజు, సర్పంచ్ మూరా అలంకారం, జనసేన మండల నాయకుడు తోట శ్రీనివాసరావు పాల్గొన్నారు.

• ఆకివీడు : ఆకివీడు నగర పంచాయతీ కార్యాలయం వద్ద వందరోజుల్లో మెచ్చిన ప్రభుత్వం సమావేశం టీడీపీ పట్టణ అధ్యక్షులు బొల్లా వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కమిషనర్ కృష్ణమోహన్, వైస్‌ఛైర్మన్ పుప్పాల పండు, బొల్లా శేషుబాబు, మన్నే లలితాదేవి, సావిత్రమ్మ తదితరులు ఉన్నారు.

### జగన్ పాలనలో రాష్ట్రం అంధకారం : కేంద్ర మంత్రి వర్మ

ఆచంట/మొగల్తూరు, సెప్టెంబరు 24 : జగన్ ప్రభుత్వంలో ఐదేళ్ల పాటు రాష్ట్రం అంధకారమైందని, అప్పుల పాలైందని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆచంట మండలం కరుగోరుమిల్లిలో ఎమ్మెల్యే పితానితో పాటు ఆయన ముఖ్యఅతిథులుగా మాట్లాడారు. గత ప్రభుత్వంలో జగన్ రాష్ట్రాన్ని అన్నివిధాలా నాశనం చేశాడని మద్యం అమ్మకాలపై రుణాలు తెచ్చిన వ్యక్తి జగన్ అన్నారు. రానున్న రోజుల్లో ఆచంట నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే పితానితోపాటు ప్రత్యేక దృష్టి పెడతానన్నారు. ఎమ్మెల్యే పితాని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లోనే ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించి ఇది మంచి ప్రభుత్వంగా చెప్పించుకుంటున్నామన్నారు. సర్పంచ్ అల్లం పద్మావతి అధ్యక్షతన ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఉప్పలపాటి సురేష్‌బాబు, ఎంపీపీ దిగుమర్తి సూర్య కుమారి, సలాది మురళీకృష్ణ, అల్లం సూర్యప్రకాష్, ఉంగరాల లక్ష్మణ్, ముత్యాల ఏడుకొండలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

• మొగల్తూరు మండలం శేరేపాలెం గ్రామంలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ మాట్లాడారు. సభకు గ్రామ సర్పంచ్ తణుకుల మునేశ్వరరావు అధ్యక్షత వహించారు. నాయకులు నిప్పులేటి తారక రామారావు, గట్టెం శ్రీను, పులపర్తి త్రిమూర్తులు, కవురు శ్రీనివాస్, కొల్లాటి గోపి తదితరులు మాట్లాడారు.


సీఎంకు చెక్కు, చిత్రపటాన్ని అందించిన దాత కాశీవిశ్వనాథరాజు, తదితరులు


ఎమ్మెల్యే అంజిబాబుకు రూ.3.26 లక్షల చెక్కు అందిస్తున్న దాతలు


ఎమ్మెల్యే ఆరిమిల్లికి రూ.2 లక్షల చెక్కు అందిస్తున్న బెల్ వెదర్ స్కూల్ విద్యార్థులు

# వరద బాధితులకు విరాళాల వెల్లువ

భీమవరంటౌన్, సెప్టెంబరు 24 : విజయవాడ వరద బాధితుల సహాయార్థం భీమవరం ఆనంద గ్రూప్స్ రూ.50 లక్షలు, భీమవరం భారతీయ విద్యా భవన్స్ విద్యార్థులు సేకరించిన రూ.15 లక్షలు మొత్తం రూ.65 లక్షల విరాళాన్నిసీఎం నారా చంద్రబాబు నాయుడుకి ఆనంద గ్రూప్ ఛైర్మన్ ఉద్దరాజు కాశీ విశ్వనాథ రాజు, జోగి వర్మ, కంతేటి వెంకటరాజు, సమంతపూడి శ్రీరామరాజు, బుద్ధరాజు శివాజీ రాజు, భవన్స్ ప్రిన్సిపాల్స్ కలిసి అందించారు. ఈ సందర్భంగా దాతలను సీఎం అభినందించారు.

• భీమవరం టౌన్ : వరద బాధితుల సహాయార్థం భీమవరంలో పలువురు దాతలు రూ. 3 లక్షల 26వేల232 విరాళాన్ని ఎమ్మెల్యే అంజిబాబుకు అందించారు. భీమవరం క్లాత్ మర్చంట్ అసోసియేషన్ రూ3 లక్షల 01,116 అందించారు భీమవరం స్టాకిస్ట్ అండ్ డిస్ట్రిబ్యూటర్స్ రూ. 25,116 సహాయాన్ని ఎమ్మెల్యే అంజిబాబుకు అందించారు. దాతలను ఎమ్మెల్యే అభినందించారు.

• తణుకు: చిన్నారులు తమ పాకెట్ మనీ వరద బాధితులకు ఇవ్వడం అభినందనీయమని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. మంగళవారం ఆరిమిల్లి క్యాంపు కార్యాలయంలో బెల్ వెదర్ స్కూలు విద్యార్థులు, యాజమాన్యం కలసి రూ. 2లక్షల చెక్కును సీఎం సహాయనిధికి అందజేశారు.

• గణపవరం: విజయవాడ వరద బాధితుల సహాయార్థం గణపవరం మండలం ముప్పర్తిపాడు ఎంపీయూపీ స్కూల్ విద్యార్థులు సేకరించిన రూ.25,130 ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజుకు అందజేశారు. ఎంఈవో పి.శేషు, అల్లూరి బదిరీ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

• యలమంచిలి : విజయవాడ వరద బాధితులకు బాసటగా నిలిచేందుకు కట్టుపాలెం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు రెండురోజుల వ్యవధిలో రూ.24,321 విరాళం సేకరించారు. సేకరించిన విరాళాన్ని పాఠశాల హెచ్ఎం జి.వి.శేషసాయికి మంగళవారం అందజేశారు. ఈ విరాళం మొత్తాన్ని ఎంఈవో ద్వారా జిల్లా విద్యాశాఖాధికారికి అందిస్తామని తెలిపారు. అనంతరం పలువురు గ్రామస్తులు విద్యార్థులను అభినందించారు. ఆకుల వెంకటేశ్వరరావు, పెచ్చెట్టి రాంబాబు, కుడుపూడి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు


కరుగోరుమిల్లిలో డ్రోన్‌ను ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, ఎమ్మెల్యే పితాని


దర్శిపర్రులో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్


గొంది గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాయకర్

# రైతాంగం అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి

» కేంద్ర మంత్రి వర్మ, ఎమ్మెల్యే పితాని

ఆచంట/పోడూరు/పెనుగొండ, సెప్టెంబరు 24 : రైతాంగం అభివృద్ధికి ప్రభుత్వాలు ఎప్పుడూ కృషి చేయడంతోపాటు వారిని ఆదుకునేందుకు అనేక ప్రోత్సాహకాలు అందిస్తాయని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. ఆచంట మండలం కరుగోరుమిల్లిలో మంగళవారం 'పొలం పిలుస్తుంది' కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా వారు మాట్లాడుతూ వ్యవసాయంలో మెలకువలు నేర్చుకునేందుకు పొలం పిలుస్తుంది వంటి సదస్సులు ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన ప్రశ్నలకు మార్టేరు వరి పరిశోధనా శాస్త్రవేత్తలు సమాధానం ఇచ్చారు. పోడూరు మండలం గుమ్మలూరులో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పాల్గొన్నారు. కరుగోరుమిల్లిలో సర్పంచ్ అల్లం పద్మావతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి జడ్ వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ ఉప్పలపాటి సురేష్ బాబు, ఎంపీపీ దిగుమర్తి సూర్య కుమారి, ఏవో బి. నాగరాజు, మార్టేరు శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. గుమ్మలూరులో సర్పంచ్ గొట్టుముక్కల సోనియారమేష్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పెన్మెత్స రామభద్రరాజు, కుక్కల దుర్గారావు, దొంగ సూర్యప్రసాదు, పితాని సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. పెనుగొండ మండలం వడలి, పెనుగొండ గ్రామాల్లో టీడీపీ మండల అధ్యక్షుడు వెలిచేటి బాబూరాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఏవో పి.స్పందన మాట్లాడుతూ వరి పంటలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులపై వివరించారు. పెనుగొండ రైతులు పంట కాలువ సమస్యను సర్పంచ్ నక్కా శ్యామలాసోనిశాస్త్రి వద్దకు తీసుకు రాగా త్వరలో పరిష్కరిస్తానని తెలిపారు.

• పెంటపాడు/తాడేపల్లిగూడెం రూరల్ : రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం తాడేపల్లిగూడెం రూరల్ దర్శిపర్రులో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. సర్పంచ్ కోలా శేషవేణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ధాన్యాన్ని అమ్ముకునేందుకు కూడా రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. అనంతరం రైతులకు ఎలుకల నివారణ మందును అందజేశారు. కూటమి మండల అధ్యక్షులు కిలపర్తి వెంకట్రావు, పుల్లా బాబి, దత్తు ప్రసాద్, దాసరి అప్పన్న, ఉప సర్పంచ్ కోలా మార్కండేయులు, పాలూరి వెంకటేశ్వరరావు, ఏడీఏ మురళీకృష్ణ, తహసీల్దార్ శ్రీనివాస్, శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు. తాడేపల్లిగూడెం మండలం పడాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం ఏవో ఆర్ఎస్ ప్రసాద్ మంగళవారం నిర్వహించారు. ఉద్యాన శాస్త్రవేత్త చిరంజీవి, మండల ఉద్యాన అధికారి శ్రీలక్ష్మి, వెటర్నరీ సిబ్బంది, రైతులు కొత్త ధనరాజు, కామిశెట్టి శ్రీనివాసు, పిచ్చుకల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

• నరసాపురం రూరల్ : రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్వరలో మట్టి నమూనాల పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే నాయకర్ అన్నారు. మంగళవారం గొంది గ్రామంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు అక్వా, ఉద్యాన, వ్యవసాయ పంటలపై శాస్త్రవేత్తలు, అధికారులచే అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే వేసవి నాటికి మండలంలో ఉన్న మురికికాల్వలను ఆధునీకరిస్తామన్నారు. టీడీపీ ఇన్‌ఛార్జీ పొత్తూరి రామరాజు మాట్లాడుతూ రైతులకు పండించే పంటకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. అనంతరం పొలంలో ఎలుకల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏడీఈ అనిల్‌కుమారి, సర్పంచ్ మద్దాల అంజిబాబు, వాతాడి ఉమా, యర్రంశెట్టి నాగేశ్వరరావు, డాక్టర్ సుధాకర్ పాల్గొన్నారు.

• కాళ్ల/ఆకివీడు/ఉండి : కాళ్ళ మండలం పెదఅమిరంలో పొలం పిలుస్తోంది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వనరుల కేంద్రం నుంచి జిబాలనాగేశ్వరమ్మ పాల్గొన్నారు. గ్రామంలో వరిపొలాన్ని పరిశీలించి ఆకు ఎండు తెగులు, ఆకు ముడత ఉన్నాయని గుర్తించారు. అనంతరం సామూహిక ఎలుకలు నివారణ కార్యక్రమంలో ఎలుకల బొరియలను గుర్తించి వాటిని మట్టితో పూడ్చివేశారు. 25న అన్ని గ్రామ రైతు సేవా కేంద్రాలలో బ్రోమోడైలోన్ ఎర మందును పంపిణీ చేస్తామని రైతులకు తెలిపారు. ఏవో సి.జయవాసుకి, వెటర్నరీ డా.జి చంద్రబాబు, వ్యవసాయ, ఇరిగేషన్, వెటర్నరీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. ఆకివీడు వ్యవసాయ కార్యాలయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి పొలం పిలుస్తోంది పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు. డ్రోన్ వినియోగం, ఎలుకలు నివారణ తదితర అంశాలపై రైతులకు వివరించారు. ఎంపీపీ కఠారి జయలక్ష్మి, మత్స్యశాఖ, వెటర్నరీ అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు. ఉండి మండలం మహదేవపట్నంలో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని ఆకివీడు ఏడీఏ కెప్రశ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.

• భీమవరం రూరల్ : సార్వా సాగులో అవసరం మేరకే ఎరువులు వాడాలని మండల వ్యవసాయాధికారి నిమ్మల శ్రీనివాస్ రైతులకు సూచించారు. మంగళవారం రాయలం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మాజీ సర్పంచ్ కోళ్ళ అబ్బులు, సోమరాజు, వెటర్నరీ డాక్టర్ పుండరీబాబు, డ్రైనేజీ ఏఈ ప్రకాష్, ఇరిగేషన్ ఏఈ ప్రసాద్‌రాజు, రైతులు పాల్గొన్నారు.

• పాలకొల్లు రూరల్ : మండలంలోని లంకలకోడేరు, అరట్లకట్ట గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు సమగ్ర సస్యరక్షణ చర్యలు సాగునీటి యాజమాన్యంపై రైతులకు అవగాహన కలిగించారు. కార్యక్రమంలో రైతులు నెక్కంటి ఆదినారాయణ, సీహెచ్ కుటుంబరావు, ఆకుల స్వామి, సురేష్ కుడకా కోటేశ్వరరావు, చొప్పల వెంకట్రావు, ఎం సుబ్బారావు, ఎం.శ్రీనివాసరావు, ఇర్రింకి లక్ష్మయ్య, ఏడీఏ, ఏవో ఆర్‌బీకే సిబ్బంది తదితర రైతులు పాల్గొన్నారు.

• గణపవరం : కూటమి ప్రభుత్వం వరిసేద్యాన్ని లాభసాటిగా చేయడమే లక్ష్యంగా పని చేస్తుందని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. మంగళవారం సీహెచ్ అగ్రహారంలో 'పొలం పిలుస్తోంది' నిర్వహించారు. సామూహిక ఎలుకల నియంత్రణ కార్యక్రమాన్ని ప్రారంభించి ఎలుకల ఎరను రైతులకు ఆయన పంపిణీ చేశారు. ఏడీఏ పి.మురళీకృష్ణ, ఏవో ప్రసాద్, టీడీపీ అధ్యక్షుడు ఇందుకూరి రామకృష్ణంరాజు, సర్పంచ్ అప్పారావు పాల్గొన్నారు.


రామరాజుకు స్వీట్ తినిపిస్తున్న జాకీర్.. కళింగపాలెంలో సంబరాలు

## ఏపీఐఐసీ చైర్మన్‌గా రామరాజు.. టీడీపీ సంబరాలు

ఆకివీడు/ఆకివీడు రూరల్, సెప్టెంబరు 24 :టీడీపీ జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజుకు ఏపీఐఐసీ చైర్మన్ పదవిని అధిష్టానం ప్రకటించడంతో మంగళవారం మండలంలో టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. ఈ పదవి వల్ల ఈ ప్రాంతం పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందుతుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. పూజారి వరప్రసాదు, దుంపల జనార్దన, సిమ్మ రాజారావు, తాండ్ర జ్యోగిరాజు, గురువెల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు. అమరావతిలోని కేంద్ర కార్యాలయంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద రామరాజుకు మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి జాకీర్ మిఠాయి తినిపించారు. ఎమ్మెల్యే కనుమూరి రఘురామ, జిల్లాలోని కూటమి శ్రేణులు అభినందనలు తెలిపారు.


ఆకివీడులో కూటమి శ్రేణుల ర్యాలీ

## హిందూ ధర్మాన్ని కాపాడేందుకు ఏకమవుదాం

భీమవరం టౌన్, సెప్టెంబరు 24 : హిందూ ధర్మాన్ని కాపాడుకుందాం .. హిందువులంతా ఏకం కావాలని, తిరుపతి లడ్డూపై జరుగుతున్న విషయంపై అందరూ ఖండించాలని హిందూ ధర్మ పరిరక్షణ సభ్యులు గన్నాబత్తుల శ్రీనివాస్, దాట్ల రంగరాజు, కోటికలపూడి ఫణిబాబు, వబిలిశెట్టి రామకృష్ణ, వడుపు గోపి అన్నారు. భీమవరం వెంకట్రామ థియేటర్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం సమావేశం నిర్వహించి వారు మాట్లాడారు. తిరుమలలో స్వామివారి మహా ప్రసాదంగా భావించే లడ్డూలో ఉపయోగించేటువంటి నెయ్యి కల్తీ జరిగింది అనేటు వంటి వార్త హిందువుల మనోభావాలను దెబ్బ తీస్తోందని, దోషులను వెంటనే కఠినంగా శిక్షించాలని, ఆలయాల పవిత్రతను కాపాడాలన్నారు. సరిపిడకల రామారావు, నడింపల్లి మహేష్ కుమార్ వర్మ, గ్రంధి సురేష్, ఉండపల్లి రమేష్ నాయుడు, కారుమూరి సత్యనారాయణ మూర్తి, చెరుకువాడ రంగసాయి, కుక్కల బాల తదితరులు పాల్గొన్నారు

### దోషులను కఠినంగా శిక్షించాలి : టీడీపీ జిల్లా అధ్యక్షుడు రామరాజు

ఆకివీడు : భక్తులకు స్వచ్ఛమైన ప్రసాదం అందించాల్సిన లడ్డూలో జంతువుల నూనె కలిపి అపవిత్రం చేసిన వైసీపీ ప్రభుత్వ నేతలను కఠినంగా శిక్షించాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజు, నియోజకవర్గ జనసేన, బీజేపీ కన్వీనర్లు జుత్తిగ నాగరాజు, కేరా రామ్మూర్తి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక మాదివాడ వేంకటేశ్వరస్వామి దేవస్థానం నుంచి గాంధీజీ సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. మోటుపల్లి రామవర ప్రసాద్, బొల్లా వెంకట్రావు, గొంట్లా గణపతి, నౌకట్ల రామారావు, పిల్లా బాబులు, దారపురెడ్డి కన్నబాబు, తదితరులు ఉన్నారు.

### క్షీరా రామంలో దీపారాధన

పాలకొల్లు అర్బన్ : తిరుపతి లడ్డూ అపవిత్రం కావడంతో ఏడుకొండల స్వామిని క్షమాపణ కోరుతూ మంగళవారం స్థానిక క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద క్షీరా రామలింగేశ్వర సేవాసమతి ఆధ్వర్యంలో మహిళలు వేంకటేశ్వర స్వామి దీపారాధన, విష్ణు సహస్రనామపారాయణ చేశారు. మహిళా నాయకురాలు పెండ్యాల భవాని మాట్లాడుతూ ఈవిషయంపై సమగ్ర విచారణ జరిపించి నిందితులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈవో ముచ్చర్ల శ్రీనివాసరావు, ప్రధాన అర్చకులు కిష్టప్ప, శీరం ఆనందకృష్ణ, కడియాల శ్రీనివాస్, దింట్యాల రమ, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## లడ్డూ విషయం మరిపించేందుకే ఏలూరుపాడు ఘటన

కాళ్ళ, సెప్టెంబరు 24 : తిరుపతి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వును కలిపి అపవిత్రం చేసిన అప్పటి జగన్‌రెడ్డి ప్రభుత్వంపై చర్యలు తీసుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు జరుగుతున్న తరుణంలో దాన్ని పక్కదోవ పట్టించడానికే వైసీపీ నాయకులు ఏలూరుపాడు ఘటనను జఠిలం చేస్తున్నారని టీడీపీ, జనసేన నాయకులు విమర్శించారు. జువ్వలపాలెంలో మంగళవారం ఎన్డీయే కూటమి నాయకులు, దళిత నాయకులతో విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఏలూరుపాడులో ఘటనను కొందరు వ్యక్తులు దళితుల ముసుగులో స్వార్థ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. నిజానిజాలు తెలుసుకోకుండా కులాల మధ్య చిచ్చు పెట్టేవిధంగా వ్యాఖ్యలు చేసిన మహాసేన రాజేష్‌పై చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేశారు. టీడీపీ, జనసేన మండలాధ్యక్షులు జీవీ నాగేశ్వరరావు, ఎరుబండి రామాంజనేయులు, నాయకులు మంతెన పెదనరసింహరాజు, గోకరాజు వెంకట శివరామరాజు, మాజీ ఎంపీపీ ఆరేటి వెంకటరత్న ప్రసాద్, గోకరాజు నాగరాజు, గండి నందిరాజు, యాళ్ళ రవికుమార్, ఓగిరాల రాజేష్ దళితులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల చైర్‌పర్సన్ వసతి గృహాల పరిశీలన

తాడేపల్లిగూడెం రూరల్, సెప్టెంబరు 22: తాడేపల్లిగూడెంలోని శాంతి హాస్టల్‌ను, బీసీ బాలికల వసతి గృహాన్ని జాతీయ మానవ హక్కుల చైర్‌పర్సన్ విజయ భారతి సయాని మంగళవారం తనిఖీ చేశారు. సమస్యలపై బాలికలతో వ్యక్తిగతంగా చర్చించారు. హాస్టల్స్‌లో విద్యార్థినుల వసతి, భోజన ఏర్పాట్లు, ఆరోగ్య సమస్యలు తలెత్తితే ఏం చర్యలు తీసుకుంటున్నారన్న వివరాలు తెలుసుకున్నారు. ఇన్‌చార్జ్ ఆర్డీవో సత్యనారాయణరెడ్డి, స్పందన ఫౌండేషన్ చైర్మన్ భోగిరెడ్డి ఆదిలక్ష్మి, సీఐ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## 'యూపీఏ' కార్యవర్గ సంక్షేమానికి పాటుపడదాం

ఉండి సెప్టెంబరు 24: పాస్టర్లు యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ (యూపీఏ) నూతన కార్యవర్గ సంక్షేమం కోసం పాటుపడదామని అధ్యక్షుడిగా ఎన్నికైన పాస్టరు మెల్కిసెదక్ అన్నారు.మంగళవారం ఉండి-గణపవరం రోడ్‌లోని వాగ్దాన ప్రార్థన మందిరంలో నూతన కార్యవర్గం సమావేశం జరిగింది. యూపీఏ ఉండి అధ్యక్షుడిగా కొత్తపల్లి మెల్కిసెదక్, ఉపాధ్యక్షుడిగా మాదాసి రవికుమార్, కార్యదర్శిగా మాకా ఇమ్మానుయేలు, ట్రెజరర్‌గా వైఎస్‌ప్రసాద్, జాయింట్ సెక్రటరీగా కె.ప్రసాద్‌పాల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితో పాటు మరో ఏడుగురిని సభ్యులుగా ఏకగ్రీవంగా ఎంపికచేసినట్టు తెలిపారు. వీరిని యూపీఏ పాస్టర్లు, సంఘస్థులు, ఆయా సంఘాల పాస్టర్లు, పెద్దలు అభినందించారు.

## పొగాకు దుష్ప్రభావాలపై పోస్టర్ ఆవిష్కరణ


బ్రోచర్‌ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ అస్మి

భీమవరం టౌన్/భీమవరం అర్బన్, సెప్టెంబరు 24 : పొగాకు వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించేందుకు జిల్లా వైద్యఆరోగ్యశాఖ రూపొందించిన బ్రోచర్‌ను జిల్లా ఎస్పీ అద్నాన్ సయీం అస్మి మంగళవారం ఆవిష్కరించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పీవోఎన్‌సీడీ నోడల్ ఆఫీసర్ డాక్టర్ సీహెచ్ ధనలక్ష్మి, ఎన్‌టీసీపీ బాల, డీపీవో రమేష్ తదితరులు ఉన్నారు.



అమరావతిలో మంత్రి కొల్లు రవీంద్ర, మైనింగ్ ఎండీ, స్పెషల్ సెక్రటరీలకు వినతిపత్రం అందిస్తున్న టిప్పర్ లారీల యూనియన్ నాయకులు

## నేటి నుంచి ఇసుక సరఫరా.. తొలగిన అవాంతరాలు

పాలకొల్లు, సెప్టెంబరు 24: రెండురోజులగా ఆన్‌లైన్ ఇసుక బుకింగ్‌లు జరుగుతున్నా స్టాక్ పాయింట్లలో ఇసుక ఎగుమతులు జరగడం లేదు. టిప్పర్ లారీ యూనియన్ నాయకులు నిబంధనలు అమలు చేస్తేనే ఇసుక సరఫరా చేస్తామని ఆయా జిల్లాల కలెక్టర్లు, మైనింగ్ అధికారులకు తెలిపారు. టిప్పర్ లారీ యూనియన్ నాయకులు మంగళవారం రాష్ట్ర సచివాలయంలోని సంబంధిత అధికారులను కలిసి తమ ఇబ్బందులను తెలియజేశారు. మంత్రి కొల్లు రవీంద్ర, మైనింగ్ ఎండీ, స్పెషల్ సెక్రటరీ ముఖేష్ మీనా తదితరులను టిప్పర్ లారీ రాష్ట్ర యూనియన్ నాయకులు కలిశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇసుక ర్యాంపులు, స్టాక్ పాయింట్ల నుంచి ఇసుకతోలే లారీలు నిర్ణీత డిపాజిట్ చెల్లించాలని, అగ్రిమెంట్ ఇవ్వాలని, స్లాట్ సమయానికి ఇసుక ఎగుమతికి లారీలు వెళ్లకపోతే పెనాల్టీ చెల్లించాలని గతంలో నిబంధనలు విధించారు. అయితే ఇప్పుడు వాటన్నింటినీ తొలగించడానికి మంగళవారం లారీ యూనియన్ నాయకులకు మైనింగ్ ఎండీ హామీ ఇచ్చారు. దీంతో బుధవారం నుంచి ఇసుక ఎగుమతులు జరగనున్నాయి. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా టిప్పర్ లారీల యూనియన్ అధ్యక్షుడు రావూరి రాజా, నాగరాజు, వెంకటేశ్వర రావు తదితరులు జిల్లా నుంచి అమరావతికి వెళ్లారు.



## స్కూల్ గేమ్స్‌కు రగ్బీ జిల్లా జట్ల ఎంపిక

పెదవేగి, సెప్టెంబరు 24 : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో 19 విభాగం బాలబాలికల రగ్బీ జిల్లా జట్ల ఎంపిక పెదవేగిలోని ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో మంగళవారం జరిగింది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలో విద్యాలయాల నుంచి వచ్చిన విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో బాలురు, బాలికల జిల్లా జట్లను ఎంపిక చేశామని ఎస్‌జీఎఫ్ ఉమ్మడి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.జయరాజు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ప్రిన్సిపాల్ ఎం.వెంకటేశ్వరరావు, పీఈటీ గురుమూర్తి, పీడీ, పీఈటీలు పాల్గొన్నారు.



ఆలయ ఈవోగా బాధ్యతలు చేపట్టిన మూర్తికి స్వామివారి చిత్రపటాన్ని ఇస్తున్న డిప్యూటీ ఈవో బాబూరావు

## ద్వారకాతిరుమల ఆలయ ఈవోగా మూర్తి బాధ్యతలు

ద్వారకాతిరుమల, సెప్టెంబరు 24: ద్వారకాతిరుమల దేవస్థానం ఈవోగా ఎన్‌వీఎస్ఎన్ మూర్తి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా ఆయన స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. అనంతరం ఆలయ ముఖమండపంలో అర్చకులు ఆయనకు స్వామివారి శేషవస్త్రాన్ని కప్పి వేదాశీర్వచనం అందజేశారు. ఇప్పటివరకూ పనిచేసిన ఈవో వేండ్ర త్రినాథరావు నుంచి చార్జ్ తీసుకున్నారు. తిరుమల తిరుపతి ఆర్జేసీగా పనిచేస్తున్న ఆయనను ద్వారకా తిరుమలకు బదిలీ చేశారు. ఇప్పటివరకూ ఈవోగా ఇక్కడ పనిచేసిన వేండ్ర త్రినాథరావును సింహాచలంలోని వరాహలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంకు బదిలీ చేశారు. చార్జ్ తీసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ క్షేత్రానికి వచ్చే భక్తులకు మరిన్ని సౌకర్యాలు అందించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు.



ప్రి రిపబ్లిక్ డే పరేడ్ శిబిరం ఎంపికల్లో పరుగు పందెం

## నన్నయలో ఎన్‌సీసీ ప్రీ రిపబ్లిక్ డే పరేడ్

రాజమహేంద్రవరం, సెప్టెంబరు 24: త్రివిధ దళాలు దేశ సరిహద్దులో రక్షణ కవచంగా ఉంటే ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వంటివి దేశ అంతర్గత రక్షణకు, భవిష్యత్‌కు దిక్సూచిలుగా నిలుస్తాయని ఉపకులపతి ఆచార్య వై.శ్రీనివాసరావు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో వెస్ట్‌జోన్ ఎన్‌సీసీ ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ శిబిరం ఎంపికలు మంగళవారం నిర్వహించారు. వీసీ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ వివిధ స్థాయిల్లో జరిగే ఎంపికల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి వచ్చే ఏడాది జనవరి 26న ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవంలో నన్నయ విశ్వవిద్యాలయ ఔన్నత్యానికి చిహ్నాలుగా నిలవాలన్నారు. ఎన్ఎస్ఎస్ రాష్ట్ర యువజన అధికారి సైదా మాట్లాడుతూ ఈ శిబిరంలో ప్రతిభ కనబరచిన విద్యార్థులను ప్రీఆర్డీ శిబిరానికి ఎంపిక చేస్తామన్నారు. ప్రతిభావంతులైన వారిని ఢిల్లీ శిబిరానికి ఎంపిక చేస్తామని తెలిపారు. మంగళవారం జరిగిన ఎంపికలకు ఉమ్మడి గోదావరి జిల్లాల్లో నుంచి 155 మంది ఎన్ఎస్ఎస్ వలంటీర్లు హాజరయ్యారు. ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వీసీ మొక్కను నాటారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వరద బాధితుల కోసం వసూలు చేసిన రూ.30 వేల చెక్కును ఆయనకు అందజేశారు.రిజిస్ట్రార్ ఆచార్య సుధాకర్, ఎన్ఎస్ఎస్ పీవో వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## బాకీకి వెళితే కిడ్నాప్ చేశారని ఫిర్యాదు

ఉంగుటూరు, సెప్టెంబరు 24 : బకాయి అడిగేందుకు వెళ్లిన ఇద్దరిని కిడ్నాప్ చేశారంటూ చేబ్రోలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాడేపల్లిగూడెం మండలం బంగారుగూడేనికి చెందిన మందల మాణిక్యాలరావు, మరో వ్యక్తి ఉంగుటూరు మండలం నీలాద్రిపురం వెళ్లగా ఇంటికి రాలేదని తమ వారిని సలీంరాజు అనే వ్యక్తి కిడ్నాపు చేశాడని బంధువులు ఫిర్యాదు చేశారు. ఉభయ వర్గాలను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తీసుకు వచ్చి విచారణ జరిపామని తగిన చర్యలు తీసుకుంటామని చేబ్రోలు ఎస్ఐ సూర్య భగవాన్ తెలిపారు. విచారణ అనంతరం ఎఫ్ఐఆర్ సంబంధిత పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేస్తామన్నారు.



ఫాస్ట్‌ఫుడ్ ఫ్యాషన్‌గా మారింది. ఉరుకుల పరుగుల జీవితంతో తినుబండరాలు తయారు చేసుకోలేక ప్రజలు ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లపై మక్కువ చూపుతున్నారు. ఎక్కడ పడితే అక్కడ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్, బజ్జీల బండ్లు, టిఫిన్ సెంటర్లు వెలుస్తున్నాయి. ఆడ-మగ, పేద-గొప్ప, చిన్నా-పెద్దా తారతమ్యం లేకుండా వాటిని తిని పొట్టలు పెంచేస్తున్నారు. కొందరు యజమానులు అపరిశుభ్ర వాతావరణంలో స్ట్రీట్‌ఫుడ్స్, వాడిన వంట నూనెనే మరలా మరలా వినియోగిస్తూ ప్రజల ఆరోగ్యాలను డేంజర్‌లో పడేస్తున్నారు.

# స్ట్రీట్ ఫుడ్.. జరభద్రం !





### వీధి వీధినా ఫుడ్ సెంటర్లు
### వాడిన నూనెతోనే మళ్లీ వంటలు
### కల్తీ పదార్థాలతో రోగాలు
### కానరాని శుభ్రత .. కొరవడిన తనిఖీలు

పాలకొల్లు/ఏలూరు టూ టౌన్, సెప్టెంబరు 24 : పరిమితి ఆహారం మాట అలా ఉంచితే పనికిమాలిన ఆహారాన్ని పరమాన్నంలా భుజించేస్తూ చాలామంది రోగాలు పాలవుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యుహెచ్‌వో చెప్పిన ప్రకారం 60 శాతం వ్యాధులు కలుషిత తాగునీరు వల్ల 40 శాతం వ్యాధులు కలుషిత ఆహార పదార్థాల వల్ల వస్తున్నాయని తేలింది. ఇప్పుడు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో గల్లిగల్లీకి టిఫెన్ సెంటర్లు, బజ్జి బండ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు కుప్పతెప్పలుగా వచ్చాయి. ఉమ్మడి జిల్లాలో సుమారు 10 లక్షలు కుటుంబాలు ఉండగా కుటుంబానికి రోజుకి వంద గ్రాములు చొప్పున వంట నూనె వినియోగిస్తే సరాసరి వంద టన్నులు ఖర్చు అవుతుంది. రోజుకి మరో 50 టన్నులు మిఠాయి అంగళ్లు రెస్టారెంట్లు, ఇంకా వివిధ వాణిజ్య వినియోగాలకు రోజుకు సుమారు 50 టన్నులు నూనె వాడేస్తున్నారు. ఇందులో వినయోగించిన నూనెనే మళ్లీ మళ్లీ వినియోగిస్తున్నారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, బజ్జీ బండ్లు, చిన్నతరహా టిఫెన్ సెంటర్లలో 20 శాతం పైబడి కాక నూనె వినియోగం అవుతున్నట్లు తేలింది. కాక నూనెతో అనేక వ్యాధులు బారిన పడుతున్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం వంట నూనెల దిగుమతులుపై దిగుమతి సుంకం పెంచడంతో ధరలు ఒక్కసారిగా ఆకాశాన్నంటాయి. దీంతో వాడిన నూనెనే వినియోగించడం మరింత పెరిగింది.

### కాక నూనెతో వ్యాధులు



ఒకసారి వేడి చేసిన నూనెను మరలా మరలా వినియోగించడం ద్వారా గుండె, లివర్ వ్యాధులు హైపర్ టెన్షన్, అల్జీమర్ వ్యాధులు వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. చెడు కొలెస్ట్రాల్ పెరగడమే కాకుండా కడుపులో మంట, గ్యాస్, కాలేయం సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అంతేకాకుండా నిషేధిత రంగులు కలిపి ప్రజలకు నోరూరించే విధంగా తయారు చేస్తున్నారు. వీటినే లొట్టలేసుకుంటూ తింటూ ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు. తనిఖీలు లేకపోవడంతో వీధి వీధికి స్టాల్స్ వెలిశాయి. ఫ్రైడ్‌రైస్, చికెన్ ఫ్రైడ్‌రైస్, ఎగ్ న్యూడిల్స్, చికెన్ నూడిల్స్ తయారీలో కల్తీ వంట నూనెలు వాడుతున్నారు. కనీస నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదు. పానీపూరి బళ్ల వద్ద శుభ్రతే ఉండదు.

### 50 శాతం మంది అల్పాహారమే

ఇప్పుడు జిల్లాలో డైట్ పేరుతో రాత్రి పూట 50 శాతం మంది అల్పాహారం పేరుతో సాయంత్రం సమయాలలో రోడ్లపై పడి స్ట్రీట్ ఫుడ్ తినేస్తున్నారు. దీంతో రోగాలు దానంతతవే చుట్టుముడుతున్నాయి. రాత్రి సమయాల్లో ఇప్పుడు 30 నుంచి 40 శాతం ఇళ్లల్లో స్టవ్ వెలిగించే పరిస్థితి కనిపించడం లేదు. బజారులో ఫాస్ట్ ఫుడ్ తిని మళ్లీ ఇంట్లో భార్య పిల్లలకు తీసుకెళ్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇలా కొనితెచ్చుకుంటున్న రోగాలు వైద్యులకు వరంగా మారుతున్నాయి

### ఆహార తనిఖీ అధికారులు ఏరీ ?

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో దశాబ్ద కాలానికి ముందు పురపాలక సంఘాల వారీగా ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు ఉండేవారు. తమ పరిధిలో ఫలహార శాలల్లోనూ, రెస్టారెంట్లలోనూ తనిఖీలు చేసి పరిశుభ్రతకు చర్యలు తీసుకునేవారు. ఇప్పుడు జిల్లాలో అధికారి సైతం క్షేత్రస్థాయిలో కనిపించడం లేదు. కొన్ని వందల సంఖ్యలో షాపులు వెలుస్తున్నాయి. కానీ వీటిలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ నుంచి పర్మిషన్ తీసుకున్నవాళ్ళు చాలా తక్కువ. ఇష్టారాజ్యంగా నిర్వహిస్తున్న ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లపై తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### కల్తీ ఆహార విక్రయాలపై చర్యలు తీసుకుంటాం

కల్తీ ఆహార పదార్థాలు తయారు చేసి అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. తరచుగా తనిఖీలు నిర్వహించి కల్తీ ఆహార పదార్థాలు తయారు చేసే వారి నుంచి శాంపిల్స్ తీసుకుంటున్నాం. వాటిని హైదరాబాదులోని ఫుడ్ శాంపిల్స్ టెస్ట్ ల్యాబ్‌కు పంపిస్తున్నాం. 14 రోజుల్లో రిపోర్టు వస్తుంది. ఆ రిపోర్టులో తేడాలున్న వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటాం. గతేడాది ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఇప్పటి వరకు 431 శాంపిల్స్ తీసుకుని ల్యాబ్‌కు పంపించాం. వాటిలో 27 శాంపిల్స్‌లో తేడా ఉన్నట్లు రిపోర్టులు వచ్చాయి. వారి నుంచి రూ.13,56,000 అపరాధ రుసుం వసూలు చేశాం.

**- రామరాజు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్**

### పరిసరాల పరిశుభ్రతే చూస్తాం

ఆహార పదార్థాల తనిఖీ చేసే అధికారం మాకు లేదు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయో లేదో చూస్తాం. ఆహారం పదార్థాలపై ఈగలు, దోమలు వాలకుండా చూసుకోవాలని యాజమానులను ఆదేశిస్తాం. శాంపిల్స్ సేకరణ, కేసులు నమోదు చేయడం, తనిఖీలు చేయడం మా పరిధిలో లేదు.

**-డాక్టర్ మాలతి, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్, ఏలూరు**

వివిధ సర్వేల ప్రకారం 60 శాతం కుటుంబాలలో కాక నూనెను విని యోగిస్తున్నట్లు తేలింది. ముఖ్యంగా పేద, దిగువ మధ్య తరగతి కుటుంబాల్లో వాడిన నూనె వినియోగం అధికంగా ఉంది. సంపన్న వర్గాలలో ఒకసారి వాడిన నూనెని ఇంట్లో పనిచేసేవాళ్లకు ఇచ్చివేయడం లేక పారవేయడం చేస్తుండగా అధిక శాతం కుటుంబాలలో వాడిన నూనే మళ్లీ వినియోగిస్తున్నారు.

కేంద్రప్రభుత్వం ఆమోదం పొందిన ఎస్ఎస్ఆర్ ఇండస్ట్రీస్ ఒకసారి వాడిన నూనెలను కొనుగోలు చేస్తుంది. ఇప్పటికే విశాఖపట్టణంలోని హోటళ్లు, గేటెడ్ కమ్యూనిటీ, అపార్టుమెంటుల్లో వాడిన వంట నూనె సేకరణకు డ్రమ్ములు ఏర్పాటు చేసి కనీస ధరకు వంట నూనెలను కొనుగోలు చేస్తున్నారు. ఈ విధానం రాష్ట్రం అంతా అమలైతే కొంత మేరకు కాక నూనె కష్టాల తగ్గుతాయి.

పాలకొల్లు పట్టణంతో సహా పలు పట్టణాలలో దుర్గంధం వెదజల్లే మురుగు డ్రైన్ల పక్కనే టిఫెన్ సెంటర్లను నిర్వహిస్తున్నారు. అటువంటి ప్రాంతాలలో హోటళ్ల నిర్వహణ ఒక ఎత్తైతే అక్కడ నిలబడి ఆబగా తినేవాళ్ల పరిస్థితి చూస్తే జాలి కలగక మానదు.



హోటల్‌లో ఆకస్మిక తనిఖీచేస్తున్న జేసీ రాహుల్ కుమార్ రెడ్డి

## హోటల్స్, బేకరీలలో నిల్వ పదార్థాలు అమ్మితే కఠిన చర్యలు : జేసీ

భీమవరం టౌన్, సెప్టెంబరు 24 : జిల్లాలో హోటల్స్, బేకరీలు, స్వీట్ షాపుల్లో నిల్వపదార్థాలను అమ్మితే కఠిన చర్యలు తప్పవని, ఇక నుంచి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. భీమవరం పట్టణంలోని ఉండి రోడ్డులో ఉన్న స్పైస్ మ్యాజిక్ రెస్టారెంట్‌ను మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. రెస్టారెంట్‌లో ఉన్న పదార్థాల ప్యాకెట్లను స్వయంగా పరిశీలించారు. ఇటీవల కొన్ని హోటల్స్‌లో నిల్వ ఆహార పదార్థాలు అమ్మడం కారణంగా ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారన్నారు. ఈరోజు తనిఖీలో భాగంగా స్పైస్ మ్యాజిక్ రెస్టారెంట్‌లో మటన్ కర్రీ, చిల్లీ పౌడర్ శ్యాంపిల్స్ తీశామన్నారు. వీటిని ల్యాబ్‌కు పంపుతున్నామన్నారు. పరీక్షలలో కల్తీ అని తేలితే రిపోర్టులు ఆధారంగా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఆహార పదార్థాలపై ఫుడ్ కలర్స్ పూసి తాజాగా ఉన్నట్లు చూపిస్తున్నారని అలాంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టేస్టింగ్ సాల్టు వినియోగం కూడా జరుగుతుందని దీనివల్ల అనారోగ్యాలు వస్తాయన్నారు. స్వీట్ షాపులు, బేకరీలులో నిల్వ ఉంచినవి అమ్ముతున్నారని తన దృష్టికి వచ్చిందని అలాంటి వారిపై చర్యలు తప్పవన్నారు. జిల్లా ఆహార భద్రత తనిఖీ అధికారి ఏ.ఎస్.ఆర్ రెడ్డి, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ఎం.శ్రీనివాస్ ఉన్నారు.



## ఐదు రోజుల బాలుడికి చికున్ గున్యా

ఆకివీడు, సెప్టెంబరు 24 : నవజాతి శిశువుకు చికెన్ గున్యా వ్యాధి సోకడంతో నివారణకు ప్రైవేటు వైద్యులు చికిత్స అందించి తల్లీబిడ్డను ఇంటికి క్షేమంగా పంపించారు. కుప్పనపూడికి చెందిన నాగ సరస్వతి ఈనెల 5న బిడ్డకు జన్మనిచ్చింది. ముక్కు దగ్గర బాగా నల్లగా ఉండడంతో పాటు చికెన్ గున్యా లక్షణాలు కనబడ్డాయి. దీంతో తల్లిదండ్రులు భీతిల్లిపోయారు. స్థానిక రామరాజు హాస్పటల్‌కు తీసుకు వెళ్లగా చిన్న పిల్లల వైద్యుడు కలిదిండి మహేష్‌వర్మ వైద్యం అందించారు. రక్తనమూనాలు ఢిల్లీ ల్యాబ్‌కు పంపించారు. రిపోర్టు పాజిటివ్ రావడంతో ఊపిరి పీల్చుకున్నారు. వైద్యుడు రామరాజు మాట్లాడుతూ తల్లికి తొమ్మిదో నెలలో జ్వరం రావడంతో ఎంతకీ తగ్గకపోవడంతో చికున్‌గున్యాగా గుర్తించామన్నారు. తల్లి నుంచి బిడ్డకు ఈ వ్యాధి సోకిందన్నారు. యాభై ఎనిమిది వేల మంది చిన్నారుల్లో ఒక్కరికి అరుదుగా ఈ వ్యాధి సోకుతుందన్నారు.

## విద్యుత్ శాఖలో ఈఈలు, డీఈఈల బదిలీలు

ఏలూరుసిటీ, సెప్టెంబరు 24: విద్యుత్ శాఖలో భారీ ఎత్తున బదిలీలు నిర్వహించారు. ఈఈలు, డీఈఈలు క్యాడర్‌లో ఏలూరు సర్కిల్ పరిధిలో బదిలీలకు ఏపీఈపీడీసీఎల్ సీఎండీ ఉత్తర్వులు జారీ చేశారు. నిడదవోలు ఈఈ వీరభద్రరావును జగ్గంపేటకు, ఏలూరు డీఈ ఝాన్సీని పశ్చిమ గోదావరి ఈఈ టెక్నికల్ అండ్ కన్‌స్ట్రక్షన్‌కు, ఏలూరు ఈఈ నటరాజన్‌ను రాజమహేంద్రవరం ఈఈ/డీపీఈగా, తాడేపల్లిగూడెం ఈఈ వెంకటేశ్వర రావును పశ్చిమగోదావరి ఈఈ (ఆపరేషన్స్), భీమవరం ఆపరేషన్ ఈఈ పీర్ అహ్మద్‌ఖాన్‌ను ఏలూరు ఈఈ (టెక్నికల్), విజయవాడలో ఎస్ఎల్‌డిసి ఈఈ నరసింహమూర్తిని తాడేపల్లిగూడెం ఈఈ (ఆపరేషన్స్), ఏలూరు ఈఈ (ట్రాన్స్‌ఫార్మర్స్) నారాయణ అప్పారావును నిడదవోలు ఈఈ (ఆపరేషన్), తాడేపల్లిగూడెం ఈఈ (ఎంఅండ్‌పీ) రఘును పశ్చిమ గోదావరి ఈఈ (ఎంఆర్‌టీ)గా బదిలీ చేశారు. కామవరపుకోట డిప్యూటీ ఈఈ సీఅండ్‌వోకు పదోన్నతి కల్పించి ఏలూరు ఈఈగా (ఎంఆర్‌టీ) నియమించారు.

### డీఈఈ బదిలీలు

ఏలూరు హెచ్‌టీఎం -1 డీఈఈ మురళీకృష్ణను కామవరపుకోట ఆపరేషన్ డీఈఈగా, తణుకు ఆపరేషన్ డీఈఈ రామకృష్ణను ఏలూరు హెచ్‌టీసిటిఎం-2 డీఈఈగా, పెద్దాపురం కమర్షియల్ అండ్ టెక్నికల్ డీఈఈ రాంబాబును భీమవరం ఆపరేషన్ డీఈఈగా నియమించారు. బొమ్మూరు హెచ్‌టీఎం-1 డీఈఈ కృష్ణనాయక్‌ను కొవ్వూరు ఆపరేషన్ డీఈఈగా కొవ్వూరు ఆపరేషన్ డీఈఈ అచ్యుతాచారిని బీఆర్ అంబేడ్కర్ కోనసీమ హెచ్‌టీసిటిఎం-2 డీఈఈగా, ఏలూరు సీటీఎం డీఈఈ శ్రీనివాసరావును ముమ్మిడివరం ఆపరేషన్ డీఈఈగా, వట్లూరు జిల్లా స్టోర్స్ డీఈఈ రమాదేవిని ఏలూరు కమర్షియల్ అండ్ టెక్నికల్ డీఈఈగా, ఏలూరు డీఈఈ (కమర్షియల్) సుజాతను వట్లూరు జిల్లా స్టోర్స్ డీఈఈగా, ఏలూరు టీఆర్ఈ డీఈఈ రఘుబాబును ఏలూరు క్వాలిటీ కంట్రోల్ డీఈఈగా, ఏలూరు డీఈఈ (ఆపరేషన్స్) వాసును ఏలూరు హెచ్‌టీసిటిఎం -1 డీఈఈగా, ఆకివీడు ఆపరేషన్ డిఈఈ ఎల్‌వీ శ్రీనివాసరావును ఏలూరు రూరల్ ఆపరేషన్ డీఈఈగా, ఏలూరు క్వాలిటీ కంట్రోలర్ డీఈఈ మల్లేశ్వరరావును ఏలూరు డీపీఈ డీఈఈగా, నిడదవోలు కన్‌స్ట్రక్షన్ డీఈఈ చైతన్యవర్మను పశ్చిమగోదావరి కన్‌స్ట్రక్షన్ డీఈఈగా , తాడేపల్లిగూడెం ప్రొటెక్షన్ -2 డీఈఈ శ్రీనివాసరావును పశ్చిమగోదావరి టీఆర్ఈ అండ్ ప్రొటెక్షన్ డీఈఈగా, ఏలూరు డీపీఈ-1 డీఈఈ రత్నప్రకాష్‌ను పశ్చిమగోదావరి హెచ్‌టీసిటిఎం-3 డీఈఈగా, తాడేపల్లిగూడెం సీటీఎం డీఈఈ నెలబాలుడును పశ్చిమ గోదావరి హెచ్‌టీసిటిఎం-2ను తాడేపల్లిగూడెం సీటీఎం డీఈఈగా, తాడేపల్లిగూడెం హెచ్‌టిఎం-2 డీఈఈ సూర్యకళను పశ్చిమగోదావరి ఎల్‌టీఎం అండ్ ఎస్‌పిఎం డీఈఈగా, పెదవేగి ఆపరేషన్ డీఈఈ శ్రీనివాసును తణుకు ఆపరేషన్ డీఈఈగా, జంగారెడ్డిగూడెం కన్‌స్ట్రక్షన్ డీఈఈ శ్రీనివాసరావును ఆకివీడు ఆపరేషన్ డీఈఈగా, ముమ్మిడివరం ఆపరేషన్ డీఈఈ వీరభద్రరావును భీమవరం ఆపరేషన్ డీఈఈగా, భీమవరం ఆపరేషన్ డీఈఈ రాజగోపాలచౌదరిను తాడేపల్లిగూడెం ఆపరేషన్ డీఈఈగా, తాడేపల్లిగూడెం ఆపరేషన్ డీఈఈ సతీష్‌ను పశ్చిమగోదావరి కమర్షియల్ అండ్ టెక్నికల్ డీఈఈగా, ఏలూరు ప్రొటెక్షన్ డీఈఈ మురళీధర్‌ను ఏలూరు టీఆర్ఈ అండ్ ప్రొటెక్షన్ డీఈఈగా, ఏలూరు ఎస్‌పిఎం డీఈఈ రమేష్‌ను ఏలూరు ఎల్‌టీఎంఅండ్ ఎస్‌పిఎం డీఈఈగా, భీమవరం హెచ్‌టీఎం డీఈఈ వేణుగోపాల్‌ను పశ్చిమగోదావరి హెచ్‌టీసీటిఎం డీఈఈగా బదిలీ చేశారు.

### ట్రాన్స్‌కో పశ్చిమ గోదావరి ఎస్ఈగా రఘునాథబాబు

భీమవరంటౌన్, సెప్టెంబరు 24 : పశ్చిమగోదావరి జిల్లాకు సంబంధించి ట్రాన్స్‌కో సూపరిండెంట్‌ను నియమించారు. ట్రాన్స్‌కోలో జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్న రఘునాథబాబును ఎస్ఈగా నియమించారు. జిల్లా ఏర్పడిన రెండేళ్ల తరువాత ట్రాన్స్‌కో ఎస్ఈ పోస్టును భర్తీ చేశారు. ఇప్పటి వరకు ఏలూరులో ట్రాన్స్‌కో ఎస్ఈ పరిధిలోనే ఉండేది. జిల్లాకు సంబంధించిన వాటిపై ఈఈ పర్యవేక్షించేవారు. ఇప్పుడు ఎస్ఈ పోస్టు భర్తీ కావడంతో జిల్లాకు పూర్తిస్థాయి అధికారి వచ్చినట్లయింది.



వివరాలు తెలియజేస్తున్న ఎస్పీ కిషోర్

## బంగారం చోరీ దొంగలు అరెస్టు

ఏలూరు క్రైం, సెప్టెంబరు 24 : ఇంటి తాళాలు పగులగొట్టి బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, నగదు అపహరించిన ఇద్దరు దొంగలను 72 గంటల్లో అరెస్టు చేసి చోరీకి గురైన సొత్తు మొత్తాన్ని రికవరీ చేసినట్టు జిల్లా ఎస్పీ కేపీఎస్ కిషోర్ చెప్పారు. ఏలూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో కేసు వివరాలను ఎస్పీ వెల్లడించారు. ఈనెల 19వ తేదీ ఉదయం నూజివీడులోని ఎంప్లాయిస్ కాలనీలో నివాసం ఉంటున్న వల్లభనేని కాశీలక్ష్మి అన్నపూర్ణ తమ కుటుంబ సభ్యులు ఇంటికి తాళాలు వేసి ఊరు వెళ్లారు. దొంగలు ఇంటి తాళాలు పగులగొట్టి ఇంట్లోని ఇరవై ఒక కాసుల రెండు గ్రాముల బంగారు ఆభరణాలు, ఎనిమిది కేజీల వెండి వస్తువులు, 45 వేల రూపాయల నగదును అపహరించుకుపోయారు. మొత్తం 7 లక్షల పది వేల రూపాయల విలువైన సొత్తు చోరీ చేశారు ఈ సంఘటనపై నూజివీడు పోలీసులు కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ కిషోర్ ఆదేశాల మేరకు నూజివీడు సీఐ సత్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో టౌన్ ఏఎస్ఐ కాశి బేగ్, కానిస్టేబుళ్ళు రవీంద్రబాబు, శ్రీనివాసరావు, క్లూస్ టీమ్ ఎస్ఐ శ్రీనివాసరావు, హెడ్‌కానిస్టేబుళ్ళు బాలరమేష్, శంకరరావు, కానిస్టేబుల్ ధర్మరాజులు గాలింపు చేపట్టారు. ఈ నేరానికి పాల్పడిన దెందులూరు మండలం గోపన్నపాలెం పంచాయతీ మసీదుపాడుకు చెందిన గురువిందుల వెంకటరమణ (36), బొంతు నరేంద్ర (26)లను అరెస్టు చేసి వారి నుంచి చోరీ సొత్తు మొత్తం స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి

కామవరపుకోట, సెప్టెంబరు 24 : కామవరపుకోట మండలం తడికలపూడిలో ఒక రైతు తన పొలంలో కరెంటు మెయిన్ వేస్తుండగా షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. నిజవరపు సత్యనారాయణ (45) అనే వ్యక్తి తన పొలంలో నీటిని వదిలేందుకు స్విచ్ వేయగా షాక్ తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. తడికలపూడి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సత్యనారాయణకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

**క్రైమ్ కార్నర్**

## గోదావరిలో దూకి ఒకరి గల్లంతు
### బైక్ ఆధారంగా భీమవరానికి చెందిన వ్యక్తిగా గుర్తింపు



కొవ్వూరు, సెప్టెంబరు 24 : కొవ్వూరు రోడ్డుకం రైలు బ్రిడ్జిపై నుంచి గోదావరిలో దూకి ఒక వ్యక్తి గల్లంతయ్యాడు.మంగళవారం సాయంత్రం కొవ్వూరు, రాజమహేంద్రవరంల మధ్య రోడ్డు కం రైలు బ్రిడ్జి 127వ స్తంభం వద్ద బైక్‌ను పార్క్ చేసి ఒక వ్యక్తి గోదావరిలో దూకాడు. సమాచారం తెలుసుకున్న కొవ్వూరు పట్టణ ఏఎస్ఐ ప్రకాష్ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. బైక్‌ను పట్టణ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బైక్‌పై భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ స్టిక్కర్ అంటించి ఉండడం, నంబరు ప్లేట్ ఆధారంగా భీమవరం వ్యక్తిగా గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. గల్లంతైన వ్యక్తి కోసం గోదావరిలో గాలింపు చేపట్టారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ స్వాధీనం

లింగపాలెం, సెప్టెంబరు 24: అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను ధర్మాజీగూడెం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లింగపాలెం మండలంలోని తమ్మిలేరు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందటంతో ధర్మాజీగూడెం అడ్డరోడ్డు వద్ద ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకున్నారు. డ్రైవర్, ఓనర్ చిలకబత్తుల సురేష్‌పై కేసు నమోదు చేసినట్టు ఏఎస్ఐ రాంబాబు తెలిపారు. అనుమతులు లేకుండా ఎవరైనా ఇసుక తరలిస్తే వారి పై కఠినచర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## ఏలూరుపాడులో 144 సెక్షన్

కాళ్ళ, సెప్టెంబరు 24 : కాళ్ళ మండలం ఏలూరుపాడులో శాంతిభద్రలకు విఘాతం కలగకుండా నేటి నుంచి 14 రోజుల పాటు గ్రామంలో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు కాళ్ళ ఎస్ఐ నాళం శ్రీనివాసరావు, ఇన్‌చార్జి తహసీల్దార్ నాగార్జునలు తెలిపారు. జిల్లా ఎస్పీ, భీమవరం డీఎస్పీ ఆదేశాల మేరకు ఆకివీడు సీఐ ఆధ్వర్యంలో 144 సెక్షన్ అమలు చేయనున్నట్లు చెప్పారు. గ్రామంలో ఎక్కడా గుంపుగా గాని ఐదుగురు కంటే ఎక్కువ వ్యక్తులు గాని ఉండరాదని స్పష్టం చేశారు. బయట నుంచి వచ్చి గ్రామంలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## దొరకని మెడికో ఆచూకీ.. మారేడుమిల్లిలో కొనసాగుతున్న గాలింపు



మారేడుమిల్లి, సెప్టెంబరు 24: అల్లూరి జిల్లా మారేడుమిల్లి జల తరంగిణిలో ఆదివారం కొట్టుకుపోయిన మెడికల్ విద్యార్థి చింతకుంట్ల హరదీప్ అచూకీ ఇంకా లభ్యం కాలేదు. ఆదివారం జరిగిన ఈ దుర్ఘటన అనంతరం సహాయక చర్యలు చేపట్టిన అధికారులు సోమవారం ఇద్దరు వైద్య విద్యార్థినుల మృతదేహాలను కనుగొన్న సంగతి తెలిసిందే. మరొక విద్యార్థి ఆచూకీ కోసం మంగళవారం కూడా ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలతో కొండవాగులు, కల్వర్టులు క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థి జాడ కన్పించక పోవడంతో రంపచోడవరం ఏఎస్పీ జగదీష్ అడహళ్లి ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి డ్రోన్ కెమెరాను వినియోగిస్తూ జల్లెడ పడుతున్నారు. జల తరంగిణి నుంచి నీటి ప్రవాహం పలు కల్వర్టులు, దట్టమైన పొదలు మీదుగా ప్రవహిస్తూ పాములేరు వాగులోకి అక్కడి నుంచి గోదావరి నదిలోకి నీటి ప్రవాహం చేరుకొనే అవకాశం ఉండడంతో ఆ దిశగా గాలింపు చేపట్టారు. ఎన్‌డీఆర్ఎఫ్‌తో పాటు ప్రత్యేక బృందం డ్రోన్ కెమెరా సాయంతో పాములేరు వాగులో కొన్ని కిలోమీటర్ల మేర గాలింపు చేపట్టింది మంగళవారం బాగా చీకటి పడడంతో పాములేరు వాగు ప్రమాదకరంగా ఉండడంతో తిరిగి బుధవారం గాలింపు చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. సబ్ కలెక్టరు కల్పశ్రీ, తహసీల్దారు సుబ్బారావు, సీఐ మురళీకృష్ణ పర్యవేక్షిస్తున్నారు.

## చెల్లని చెక్కు కేసులో జైలు శిక్ష

నూజివీడు, సెప్టెంబరు 24: చెల్లని చెక్కు ఇచ్చిన కేసులో ఉయ్యూరుకు చెందిన పల్లగాని విజయ్‌కుమార్‌కు ఆరు నెలల జైలు, రూ. 3 లక్షల జరిమానా విధిస్తూ నూజివీడు స్పెషల్ మేజిస్ట్రేట్ వేల్పుల కృష్ణమూర్తి మంగళవారం తీర్పు ఇచ్చారు. నూజివీడుకు చెందిన దండమూడి అజయ్‌కుమార్, పల్లగాని విజయ్‌కుమార్‌కు 2018లో రూ.2 లక్షల 50 వేలు అప్పుగా ఇచ్చాడు. తరువాత బాకీ చెల్లించమని కోరగా విజయ్‌కుమార్ రూ.2 లక్షల 75 వేలు చెక్కు అజయ్ కుమార్‌కు ఇచ్చాడు. ఆ చెక్కు చెల్లలేదు. దీంతో అజయ్ కుమార్ కోర్టులో కేసు వేయగా, విచారణ అనంతరం న్యాయమూర్తి పలగాని విజయ్‌కుమార్‌కు జైలు, జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.